

బిల్డ్ అమరావతి అంటూ వెంకటపాలెం శిబిరంలో నినాదాలు చేస్తున్న మహిళలు

రైతుల ఉసురుతో వైసీపీ పతనం తప్పదు

● 1578వ రోజుకు చేరుకున్న రైతుల ఆందోళనలు

తుళ్ళూరు, ఏప్రిల్17: మూడు ముక్కలాటతో అమరావతిని వైసీపీ పాలకులు నాశనం చేశారని రాజధాని అమరావతికి 33వేల ఎకాలు త్యాగం చేసిన రైతులు పేర్కొన్నారు. బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతు కూలీలు, మహిళలు చేస్తున్న ఆందోళనలు శుక్రవారం నాటికి 1578వ రోజుకు చేరుకున్నాయి. రైతు ధర్నా శిబిరాలు, ఇళ్ల వద్ద నుంచి నిరసన దీక్షలు, ఆందోళనలు చేసి మాట్లాడారు. రాష్ట్ర రాజధాని కోసం భూములిచ్చిన తమను సీఎం జగన్‌రెడ్డి నడిరోడ్డు మీద నిలబెట్టాడన్నారు. రైతులు ఉసురు పోసుకున్న వైసీపీ పతనం తప్పదన్నారు. రాష్ట్ర శ్రేయస్సు కోరే వారైతే అమరావతి అభివృద్ధిని కొనసాగించే వారని పేర్కొన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి చేసే పాలకులను ఎన్నికల్లో గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. బిల్డ్ అమరావతి, జై ఆంధ్రప్రదేశ్ అంటూ దీపాలు వెలిగించి నినాదాలు చేశారు. రాజధాని 29 గ్రామాల్లో అమరావతి రాష్ట్ర ఏకైక రాజధానిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.

సూర్యలంక తీరంలో సందడి



సూర్యలంక తీరంలో అధిక సంఖ్యలో పర్యాటకులు వచ్చిన దృశ్యం

బాపట్లరూరల్, ఏప్రిల్12: ప్రముఖ పర్యాటక కేంద్రం సూర్యలంక సముద్రతీరం శుక్రవారం పర్యాటకులతో కిక్కిరిసి సందడి వాతావరణం నెలకొంది. రంజాన్ పండుగ అనంతరం రోజు ముస్లింలు సముద్రతీరాన స్నానాలు చేయటం ఆనవాయితీగావస్తోంది. కుటుంబసభ్యులతో కలిసి తీరంలో స్నానా లు ఆచరించిన అనంతరం తీరం ఒడ్డున, ఆదర్శనగర్ సమీపంలోని జీడిమామిడితోటల వద్ద వనభోజనాలను చేస్తూ సంతోషంగా గడిపారు. బాపట్లరూరల్ సీఐ శ్రీహరి పోలీసు సిబ్బందితో కలిసి తీరంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

సీజీజీబీ గుంటూరు జిల్లా చైర్మన్‌గా ప్రమోద్‌కుమార్‌రెడ్డి



నూతన చైర్మన్ ప్రమోద్‌కుమార్‌రెడ్డి

గుంటూరు, ఏప్రిల్ 12: గుంటూరు బ్రాడీపేటలో ప్రధాన కేంద్రంగా కొనసాగుతున్న ఉమ్మడి గుంటూరు, ఉభయ గోదావరి జిల్లాల్లో పనిచేస్తున్న చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు నూతన చైర్మన్‌గా కే ప్రమోద్‌కుమార్ రెడ్డి శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా ముంబై ప్రధాన కార్యాలయంలో జనరల్ మేనేజర్‌గా పని చేస్తూ గ్రామీణ బ్యాంకు చైర్మన్ గా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలతో నూతన చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

పంచాయతీల.. నిధులు మళ్లింపు

● నిధులను బదిలీ చేసుకున్న రాష్ట్ర ప్రభుత్వం
● 1172 పంచాయతీలకు జమ కాని రూ.42 కోట్లు
● ఉద్యమ బాటలో సర్పంచ్‌లు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

పంచాయతీలను ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం తన ఖాతాలకు మళ్లించుకుంది. పల్లెల్లో ప్రగతిపనులను అడ్డుకుంటోంది. 15వ ఆర్థిక సంఘం నిధులను కేంద్రం విడుదల చేసింది. వెనువెంటనే పంచాయతీల బ్యాంకు ఖాతాలకు జమ చేయాలని కేంద్ర ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులను బుట్టదాఖలు చేసింది. నిధుల్లేక కనీసం పారిశుధ్య పనులను పల్లెల్లో నిర్వహించలేని దుస్థితి నెలకొంది. పంచాయతీలకు నిధులు జమ చేయాలని సర్పంచ్‌ల సంఘాలు ప్రభుత్వాన్ని కోరినా పట్టించుకుంటున్న దాఖలాలు లేవు. ఈ నేపథ్యంలో నిధుల కోసం సర్పంచ్‌లు ఉద్యమ బాట పట్టనున్నారు. పల్నాడు, బాపట్ల, గుంటూరు జిల్లాల్లోని 1172 పంచాయతీలకు రూ.42కోట్లకు పైగా పంచాయతీలకు జమచేయాల్సి ఉంది.



పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి కన్నబాబుకు వినతిపత్రం అందజేస్తున్న జాస్తి వీరాంజనేయులు

గ్రామస్వరాజ్యం తీసుకుకోస్తున్నామని చెప్పుకొంటున్న రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను హరించివేస్తోంది. ఇప్పటికే సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి వీటి అధికారాలకు గండి కొట్టింది. ఈ నేపథ్యంలోనే 15వ ఆర్థిక సంఘం నిధులను ప్రభ్వుతం పీడీ ఖాతాకు బదిలీ చేసుకుంది. సచివాలయాల నిర్వహణకు అయ్యే ఖర్చును స్థానిక సంస్థలను బాదుతోంది. ఇంతటితో ఆగక కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే నిధులపైనా సర్కారు కన్నేయడం దుర్మార్గమని సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆర్థిక సంఘం నిధులు రాష్ట్ర ప్రభుత్వం పీడీ ఖాతాకు బదిలీ చేసుకుంది. స్థానిక సంస్థల్లో ప్రజల మౌలిక వసతులకు సంబంధించిన పనులను చేపట్టాలని కేంద్రం 15వ ఆర్థికసంఘం నిధుల వినియోగానికి మార్గదర్శకాలను విడుదల చేసింది. వీటిని తుంగలో తొక్కుతున్నారు. జలవనరులను పెంపొందిచేందుకు చెరువులు, కుంటలు అభివృద్ధి, చెక్‌డ్యాంల నిర్మాణం, ఇంకుడుగుంతలు ఏర్పాటు, తాగునీటి పథకాల అభివృద్ధి, పారిశుధ్యం మెరుగుదల, మరుగుదొడ్ల నిర్మా ణం, వ్యర్థాల నిర్వహణ తదితర పనులకు ప్రాధా న్యం కల్పించాలని సూచించింది. ఇందుకు విరుద్ధం గా ఆర్థికసంఘం నిధులను ప్రభుత్వం వాడేసు కుంటోంది.

నిధులు పంచాయతీలకు జమ చేయకుంటే ఉద్యమిస్తాం..

ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామ పంచాయతీలు, స్థానిక సంస్థలకు రూ.988కోట్లు 20 రోజుల క్రితమే విడుదల చేశామని కేంద్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధిశాఖ తెలియజేసిందని జాతీయ ఉపాధ్య క్షులు, అఖిల భారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ), ఆంధ్రప్రదేశ్ పంచాయతీ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు తెలిపారు. ఈ నిధులు పంచాయతీలను రాష్ట్ర ప్రభుత్వం జమ చేయ లేదని, ఆ నిధులు ఎక్కడికి వెళ్లాయి? ఆ నిధుల్ని ఏమి చేశారు? అని ప్రశ్నించారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ కె.కన్నబాబు కలిసి శుక్రవారం వినతిపత్రం ఇచ్చినట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీల్లో తాగు నీటి సమ స్యలు చాలా ఉన్నాయి, సిబ్బంది జీత భత్యాలు, విద్యుత్ బకాయిలు, శానిటేషన్, పెండింగ్ బిల్లులు తదితర సమస్యల తోటి గ్రామ పంచాయతీలు దీనావస్థలో ఉన్నాయని, వెంటనే పంచాయతీలకు కేంద్రం నిధులు జమచేయాలని డిమాండ్ చేశారు. నిధులు వెనువెంటనే జమ చేయకుంటే ఉద్యమించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.





మాజీ ఎంపీపీ అంబటి నవకుమార్‌కు పార్టీ కండువా కప్పుతున్న ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు, సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి

వైసీపీ హయాంలో పల్నాడులో అరాచకం

● ఉమ్మడి అభ్యర్థి యరపతినేని ● వైసీపీలో బీసీలకు గౌరవం లేదు : ఎమ్మెల్సీ జంగా
● టీడీపీలో చేరిన మాజీ ఎంపీపీ అంబటి, మరో 200 కుటుంబాలు

దాచేపల్లి, ఏప్రిల్ 12: గురజాల కేంద్రంగా పల్నాడు జిల్లా కావాలని గురజాల ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శుక్రవారం దాచేపల్లిలోని శ్రీవీర్ల అంకమ్మతల్లి దేవాలయంలో టీడీపీ, జనసేన, బీజేపీ ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ హయాంలో పల్నాడులో అరాచకం తప్ప అభివృద్ధి దాఖలాలు లేవన్నారు. కాపు నాయకులు భారీసంఖ్యలో ర్యాలీగా దాచేపల్లి నగరంలో పర్యటించి సభా ప్రాంగణాన్ని చేరుకున్నారు. ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు తొలుత అంకమ్మతల్లి ఆలయంలో ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం 5వేలకు పైగా హాజరైన ప్రజలను ఉద్దేశించి యరపతినేని మాట్లాడుతూ పల్నాడులో గత ఐదేళ్లుగా ఇష్టానుసారంగా దోపిడీ చేసిన వైసీపీని ఇంటికి పంపించే రోజులు దగ్గరలోనే వున్నాయన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో పరిశ్రమలు లేవు, రాజధాని లేదు, ఉపాధిలేదు, ఇష్టానుసారంగా దోపిడీచేశారు. రాజధానిలేని రాష్ట్రంగా తయారుచేశారు. రాజారెడ్డి రాజ్యాంగాన్ని నిర్వహిస్తున్నారని విమర్శించారు.

కాసుకు ఎందుకు ఓటెయ్యాలి..

11 మంది వ్యక్తులను చంపినందుకా.. మీ అక్రమ ధనదాహానికి తవ్విన క్వారీ గుంతలలో పడి 8మంది చిన్నారులు మృతిచెంది నందుకా.. కూలీ డబ్బులు అడిగితే కత్తులతో పొడిచి పేగులు బయటకు తీసినందుకా.. 3 వేల ఎకరాల భూమిని అన్యాక్రాంతం చేసినందుకా.. ఎందుకు కాసు ఓటెయ్యాలి. తెలంగాణ అక్రమ మద్యం తరలించినందుకా.. గంజాయి, ఖైనీ, పేకాట, మైనింగ్ మాఫియా నిర్వహించినందుకా... ఎందుకు కాసుకు ఓటెయ్యాలి అంటూ యరపతినేని ప్రజలను ప్రశ్నించారు. అధికారం నెత్తికెక్కిన కాసును ఇంటింకి పంపించేందుకు దాచేపల్లిలోని కాపు సోదరులు పొలికట్టితో ఊడ్చేందుకు సిద్ధంగా వున్నారని స్పష్టం చేశారు.

బీసీలను ఓటు బ్యాంక్‌గా వాడుకున్నారు : ఎమ్మెల్సీ జంగా

గత ఐదేళ్లుగా వైసీపీలో బీసీలను ఓటు బ్యాంక్‌గా వాడుకున్నారే గానీ వారి ఆత్మగౌరవానికి విలువ ఇవ్వలేదు. పదవులిచ్చారే గాని తగిన గౌరవం ఇవ్వలేదు. బీసీలంటే ఓటు బ్యాంక్ మాత్రంగానే కనిపించాయని ఎమ్మెల్సీ జంగా ఆరోపించారు. పల్నాడు ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఈ ప్రాంతంలో అరాచకపాలన పోవాలంటే ఎమ్మెల్యేగా యరపతినేని, ఎంపీగా శ్రీకృష్ణదేవరాయలు, ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు పనిచేయాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. పల్నాడులో రాచరికపు పాలన సాగుతుంది. ఈ పాలకులు గత ఐదేళ్లలో గనులు దోచుకోవడం, డబ్బులు పోగుచేసుకోవడం లక్ష్యంగా పనిచేశారని ఆరోపించారు. డబ్బు, అధికారం శాశ్వతం కాదు. గతంలో ఈ ప్రాంతం నుంచి ఎంతోమంది ఎమ్మెల్యేలుగా పనిచేశారు. కానీ ఇంతటి ధనదాహం, అధికారదాహం కలిగిన వ్యక్తులు ఎమ్మెల్యేలుగా లేరు. స్థానిక ఎమ్మెల్యే మాత్రం డబ్బు, అధికారమే శాశ్వతం అనుకుంటున్నారు. వైసీపీ స్థాపించక ముందు సీఎంగా జగన్ కావాలని పిడుగురాళ్ల నుంచి హైదరాబాద్ వరకు పాదయాత్ర చేశానని తెలిపారు. వైసీపీ వ్యవస్థాపకుల్లో నేనొకడి ఆ పార్టీ జెండా మోసినవారు ఆ పార్టీకి దూరంగా వున్నారు. జగ్‌ను తిట్టినవారు, పార్టీని విమర్శించిన వారు నేడు అధికారాన్ని పెత్తనాన్ని చలాయిస్తున్నారని ఆరోపించారు. అనంతరం ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు బర్త్‌డే కేక్‌ను కట్‌చేసి అడ్వాన్స్ శుభాకాంక్షలును తెలియజేశారు.

టీడీపీలో భారీగా చేరికలు..

దాచేపల్లి మాజీ ఎంపీపీగా పనిచేసిన అంబటి నవకుమార్‌తో పాటు చిరు వ్యాపారులు, శ్రీనివాసపురం, దాచేపల్లి గ్రామాలకు చెందిన కాపు సోదరులు, ఆర్యవైశ్యులు, మహిళలు, యువకులు 200 మందికి పైగా యరపతినేని శ్రీనివాసరావు సమక్షంలో పార్టీ కండువాలు కప్పుకున్నారు. దాచేపల్లి మండలంలోని మారుమూల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో కాపు సోదరులతో పాటు ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలు అధికసంఖ్యలో తరలిరావడంతో ఐదు ఎకరాల పైగా వున్న సభాప్రాంగణం జనంతో కిటకిటలాడింది. ఆయా కార్యక్రమాల్లో బెల్లంకొండ భద్రి, తంగెళ్ల శ్రీనివాసరావు, అంబటి శేషగిరిరావు, మునగా నిమ్మయ్య, కొప్పుల గిరీష్‌కుమార్, వేముల వినోద్‌రెడ్డి, అనిశెట్టి శ్రీను, తోట సాయి, కొప్పుల నరసింహారావు, అంబటి మల్లి, నర్రా పుల్లయ్య, భూషణం చెన్నయ్య, మాశెట్టి బుజ్జి, డాక్టర్ వరలక్ష్మీ, అక్కినపల్లి బాలయ్య, వేముల తిరుమలకుమార్, పఠాన్ మాబుసుభాని, సర్పంచ్ షేక్ వలి, ముప్పల వెంకట్, రుద్రాల అచ్చారావు, నరసింహారావు, ముశ్యం శ్రీనివాసరావు, తదితరులున్నారు.

ఓటుకు గడువు.. మూడు రోజులే

● 15వ తేదీలోపు దరఖాస్తులకు అవకాశం

నరసరావుపేట, ఏప్రిల్ 12: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో అధికారులు అందుకు అవసరమైన ఏర్పాట్లు విస్తృతంగా చేస్తున్నారు. అదేక్రమంలో అందరికీ ఓటు హక్కు అవకాశం కల్పించేందుకు కూడా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇప్పటి వరకు జాబితాలో పేరు లేని వారు కొత్తగా ఓటు పొందేందుకు ఇంకా అవకాశం ఉంది. ఏదేని కారణాలతో ఇప్పటి వరకు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోలేదనే నిరాశ చెందాల్సిన అవసరం లేదు. చివరి అవకాశం మిగిలే ఉంది. ఇప్పుడు ఓటు నమోదు చేసుకున్నా రానున్న ఎన్నికల్లో వినియోగించుకోవచ్చు. ఇందుకుగాను ఈ నెల 15వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలి అని అధికారులు సూచిస్తున్నారు. ఓటు దరఖాస్తుకు 18 ఏళ్లు నిండిన పౌరులందరూ అర్హులే. 2006 మార్చి 31వ తేదీలోపు జన్మించిన వారందరూ తమ పేరు నమోదుకు తక్షణమే ఫారం-6 నింపి, ధృవీకరణ పత్రాల నకలు, పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు జతపరిచి సంబంధిత బీఎల్వోకు అందజేయాలి. స్మార్ట్‌ఫోన్ లేదంటే సమీపంలోని ఇంటర్‌నెట్ సెంటర్లు, మీ సేవా కేంద్రాల్లో, ఓటర్ హెల్ప్‌లైన్ యాప్, ఈసీఐ.జీవోవీ.ఇన్.ఓటర్స్, ఈసీఐ.జీవోవీ.ఇన్ తదితర వెబ్‌సైట్ల ద్వారా ఓటుకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఓటరు జాబితాలో పేరు గల్లంతైనవారు, అర్హత ఉండి నేటికీ ఓటు హక్కు రాని వారందరూ కూడా ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. ఇప్పటికే ఓటరు జాబితాలో పేరుండి ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతానికి మార్చుకోవడానికి, కుటుంబ సభ్యులందరివీ ఒకే పోలింగ్ కేంద్రంలో లేకపోతే మార్పు చేసుకోవడానికి ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.

25న అనుబంధ జాబితా ప్రకటన

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జనవరి 22న ఎన్నికల అధికారులు ఓటర్ల తుది జాబితా ప్రకటించారు. అర్హులైన వారికి మరో అవకాశం కల్పిస్తూ ఈ నెల 15 వరకు దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఈ క్రమంలో పూర్తి వివరాలతో ఓటర్ల అనుబంధ జాబితాను ఈ నెల 25న ప్రకటిస్తారు. ఈ జాబితాలో ఓటు ఉన్న వారికి కూడా మే 13న జరిగే ఎన్నికల్లో ఓటు వేసేందుకు అవకాశం ఉంటుంది.

రేపు గుంటూరులో ఏపీ బీసీ సంక్షేమ సంఘం ప్లీనరీ సమావేశం

గుంటూరు, ఏప్రిల్ 12: ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్రస్థాయి ప్లీనరీ సమావేశం ఈనెల 14న గుంటూరు ఏటుకూరు రోడ్డులోని వివాహ కన్వెన్షన్‌లో నిర్వహించనున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు తెలిపారు. గుంటూరులో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు రాజకీయ కార్యాచరణ అనే అంశంపై బీసీ సామాజిక వర్గాల పెద్దలతో రాష్ట్రస్థాయి ప్లీనరీ సమావేశంలో చర్చించనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో సంఘం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కుమ్మర క్రాంతికుమార్ సంఘం నాయకులు అన్నవరపు నాగమల్లేశ్వరరావు, కన్నా మాస్టారు, కొల్లూరు హనుమంతరావు, కోలా అశోక్ తదితరులున్నారు.

పెదకాకాని శివాలయం ఈవోపై చర్యలు

ఎలక్షన్ కోడ్ ఉల్లంఘించిన ఘటనపై ఎన్నికల కమిషన్ సీరియస్

పెదకాకాని, ఏప్రిల్ 12: పెదకాకాని మల్లేశ్వరస్వామి దేవస్థానం ఈవో శ్రీరామవరప్రసాదరావుపై ఎన్నికల కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉగాది సందర్భంగా దేవస్థానంలో జరిగిన పంచాంగశ్రవణంలో దేవస్థాన చైర్మన్ పాలక వర్గసభ్యులతో మీటింగ్ జరపటం, వారిచేత అర్చకులకు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందించటంపై ఆంధ్రజ్యోతిలో కథనం వెలువడింది. దీనిని పరిశీలించిన అధికారులు తక్షణమే ఆయనపై చర్యలు తీసుకున్నారు. శివాలయం ఈవోను బదిలీ చేస్తూ రాష్ట్ర ఎండోమెంట్ కార్యాలయానికి రిపోర్టు చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ఎండోమెంట్ కార్యాలయంలో సూపరింటెండెంట్ ప్రసాదరావుని పెదకాకాని శివాలయం ఈవోగా నియమించారు.

కారు ఢీకొని కూలీ మృతి



కామేశ్వరరావు మృతదేహం

గంటవారిపాలెం(శావల్యాపురం), ఏప్రిల్ 12: రోడ్డు దాటుతున్న కూలీని కారు ఢీకొట్టడంతో మృతి చెందిన ఘటన గుంటూరు- కర్నూలు జాతీయ రహదారిపై మండలంలోని గంటవారిపాలెం వద్ద శుక్రవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు గంటవారిపాలెంలోని పాములకాలనీకి చెందిన కట్టా కామేశ్వరరావు(53) రోజూ ఉదయాన్నే వినుకొండకు వెళ్ళి రోజూవారీ కూలి పనులు చేసుకొంటూ జీవనం సాగిస్తున్నాడు. అదే క్రమంలో వేల్పూరుకు వెళ్ళే కొత్తరోడ్డు వద్ద బస్సు ఎక్కేందుకు శుక్రవారం రోడ్డు దాటుతుండగా వినుకొండ నుంచి గుంటూరు వెళుతున్న కారు ఢీకొట్టింది. దాంతో రోడ్డుపై పడ్డ కామేశ్వరరావుకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు వెంటనే శావల్యాపురం పీహెచ్‌సీకి తీసుకురాగా చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతునికి ఇద్దరు భార్యలు, నలుగురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. దీనిపై కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ చల్లా సురేష్ తెలిపారు.



తాడికొండలో హెలీప్యాడ్ స్థలాన్ని పరిశీలిస్తున్న పెమ్మసాని చంద్రశేఖర్, తెనాలి శ్రావణ్‌కుమార్, టీడీపీ నాయకులు

నేడు తాడికొండ, ప్రత్తిపాడులో ప్రజాగళం

● సభ ఏర్పాట్లను పరిశీలించిన పెమ్మసాని, శ్రావణ్‌కుమార్
● ప్రజాగళం సభను విజయవంతం చేయాలని టీడీపీ శ్రేణులకు పిలుపు

తాడికొండ, ఏప్రిల్12: ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ సీఎం చంద్రబాబు నాయుడు తాడికొండ నియోజకవర్గంలో శనివారం పర్యటించి ప్రజాగళం బహిరంగ సభను నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను టీడీపీ, జనసేన, బీజేపీల ఉమ్మడి గుంటూరు ఎంపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, తాడికొండ ఎమ్మెల్యే అభ్యర్థి తెనాలి శ్రావణ్‌కుమార్‌లు స్థానిక టీడీపీ నాయకులు, చంద్రబాబు భద్రతా సిబ్బందితో కలిసి పరిశీలించారు. తాడికొండ పోలీస్‌స్టేషన్ సమీపంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద చంద్రబాబునాయుడు బహిరంగ సభను జరగనుంది. సాయంత్రం 4 గంటలకు హెలికాప్టర్ ద్వారా తాడికొండకు చంద్రబాబు చేరుకుంటారు. అక్కదేవత చెరువు సమీపంలోని పొలాల్లో హెలిప్యాడ్‌ను ఏర్పాటు చేశారు. ఇందుకు సంబంధించి టీడీపీ నాయకులు హెలిప్యాడ్ పనులకు పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ చంద్రబాబు ప్రజాగళం సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తాడికొండ సభ అనంతరం ప్రత్తిపాడు నియోజకవర్గానికి వెళ్లి అక్కడ బహిరంగ సభలో పాల్గొంటారన్నారు. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపునకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తలశిల ప్రసన్నకుమార్, సీనియర్ నాయకులు ఎడ్డూరి హనుమంతరావు, టీడీపీ జిల్లా కార్యాలయ కార్యదర్శి కంచర్ల సాంబశివరావు, మాజీ ఉపసర్పంచ్ ఉమ్మనేని రామ్మోహనరావు, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ గుంటుపల్లి మధుసూదనరావు, యడ్లపల్లి సాంబశివరావు, గడ్డిపాటి సాంబశివరావు, చిగురుపాటి అనూప్, సింగు కోటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరికలు



వేమూరులో హెలీప్యాడ్ వద్ద చంద్రబాబు సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్న వైసీపీ నేతలు

వేమూరు, ఏప్రిల్ 12: ఎన్నికల ప్రచారంలో భాగంగా హెలికాప్టర్ ద్వారా వేమూరుకు వచ్చిన టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడును పలువురు వైసీపీ నాయకులు కలిశారు. వైసీపీకి చెందిన రాష్ట్ర హిస్టరీ కార్పొరేషన్ చైర్మన్ కుర్రా నాగమల్లేశ్వరి దంపతులతో పాటుగా వైసీపీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సుద్దపల్లి నాగరాజు, నాగార్జున యూనివర్సిటీ స్టూడెంట్ వింగ్ ప్రెసిడెంట్ కొలకలూరి కిరణ్‌లు కూడా టీడీపీలో చేరారు. ముందుగా వారిని మాజీమంత్రి, వేమూరు అసెంబ్లీ కూటమి అభ్యర్థినక్కా ఆనందబాబు చంద్రబాబుకు పరిచయం చేశారు. అనంతరం చంద్రబాబు వారికి స్వాగతం పలుకుతూ పార్టీ కండువాలు కప్పారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టినా దంపతులను ప్రత్యేక వాహనంలోకి ఆహ్వానించి కొద్దిసేపు చర్చించారు.

ఆలయాల్లో ఆదాయ వనరులను పెంచాలి

● రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ



ప్రసంగిస్తున్న రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ, వేదిక పైన ఆర్‌జేసీలు, డీసీ తదితరులు

గుంటూరు(కార్పొరేషన్), ఏప్రిల్12: దేవాలయాల్లో ఆదాయ వనరుల పెంపుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఈవోలను రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ ఆదేశించారు. శుక్రవారం గుంటూరు దేవాదాయ శాఖ కార్యాలయంలో ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల డీసీలు, ఏసీలు, ఈవోలు, మేనేజర్లతో ఆయన రివ్యూ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ మే నెల 20 లోగా పెండింగ్‌లో ఉన్న అద్దె బకాయిలను, కౌలు బకాయిలను వసూలు చేయాలన్నారు. బకాయిలు చెల్లించని వారిపై దేవాదాయ శాఖ ట్రిబ్యునల్ కోర్టులో కేసులు పెట్టాలన్నారు. ఆలయాలకు చెందిన బంగారాన్ని వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. బ్యాంకుల నుంచి నగదు విత్ డ్రా చేసేటప్పుడు ముందస్తుగా సంబంధిత ఉన్నతాధికారుల అనుమతి తీసుకోవాలని తెలిపారు. సమావేశంలో ఆర్‌జేసీలు చంద్రశేఖర్ ఆజాద్, నారాయణమూర్తి, డిప్యూటీ కమిషనర్లు బొంతు మహేశ్వర్‌రెడ్డి, కేవీ శ్రీనివాసరావు, శ్రీరామ వరప్రసాద్, ఏసీలు వాసు, శ్రీనివాసరెడ్డి, ఈవోలు, మేనేజర్లు పాల్గొన్నారు.

ఇక్కుర్రులో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

నరసరావుపేట రూరల్, ఏప్రిల్ 12: పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం ఇక్కుర్రు గ్రామానికి చెందిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని ఇర్ల అర్చన(17) శుక్రవారం ఆత్మహత్య చేసుకుంది. శుక్రవారం విడుదలైన పరీక్షా ఫలితాల్లో ఆమె ఫెయిలైంది. ఎంపీసీ చదువుతున్న అర్చన ఫెయిల్ కావడంతో మనస్తాపానికి గురై సూసైడ్ లెటరు రాసి ఇంట్లో ఉరేసుకుంది. కుటుంబసభ్యులు గమనించే సరికి ఆమె మృతి చెందింది. ఈ సంఘటనపై నరసరావుపేట రూరల్ పోలీసులను వివరణ కోరగా తమ దృష్టికి రాలేదన్నారు.

1,05,868 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, ఏప్రిల్ 12 (ఆంధ్ర జ్యోతి): మిర్చియార్డుకు శుక్ర వారం 94,798 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా అందులో 1,05,868 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ జాయింట్ డైరెక్టర్ కాకుమాను శ్రీనివాసరావు తెలి పారు. ఇంకా యార్డు ఆవరణలో 74,412 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ		
334	8500	18000
నెంబరు. 5	9000	13000
273	9000	12000
341	8000	16000
4884	9500	15000
సూపర్ 10	--	--
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	8000	19000
బ్యాడిగి	9000	15500
దేవనూరుడీలక్స్	8000	16500
తెల్లకాయలు	5000	11500

ఔషధ కంపెనీ భాగస్వామికి జైలు, జరిమానా

నరసరావుపేట లీగల్, ఏప్రిల్ 12: నాసిరకపు గాజుగుడ్డను విక్రయించినట్టు నేరం రుజువవ్వటంతో నిందితుడు తమిళనాడు రాష్ట్రం విరుద్‌నగర్ జిల్లా చత్రపట్టికి చెందిన జీకే సర్జికల్ భాగస్వామి తిరుకాళిముత్తు ఇళంగోవన్‌కు ఏడాది జైలు, రూ.20వేలు జరిమానా విధిస్తూ స్థానిక మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ప్రవల్లిక తీర్పు వెలువరించారు. 2015లో అప్పటి ఔషధ నియంత్రణ అధికారులు మండలంలోని మెడికల్ షాపుల్లో తనిఖీలు నిర్వహించగా నాసిరకపు గాజు గుడ్డను గమనించారు. ఈ మేరకు సదరు గాజుగుడ్డల తయారీదారుపై కేసు దాఖలు చేశారు. విచారణలో నేరం రుజువవ్వటంతో పైవిధంగా తీర్పు వెలువడింది. ప్రాసిక్యూషన్‌ను ఏపీపీ లక్ష్మీరామ్‌నాయక్ నిర్వహించారు.


నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.3.96 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	142, 151,162
చికెన్ విత్ స్కిన్	274.00
చికెన్ స్కిన్ లెస్	284.00


ప్రజాగళం
ప్రత్తిపాడు, తాడికొండ నియోజకవర్గం
రండి... తరలి రండి...
జయప్రదం చెయ్యండి...
శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి
ప్రత్తిపాడు, తాడికొండ
ప్రజాగళం సభను విజయవంతం చెయ్యండి.
బహిరంగ సభలు
ది.13.04.2024
శనివారం సాయంత్రం
5 గంటలకు తాడికొండ
సెంటర్ నందు జరుగును
శనివారం రాత్రి 7 గంటలకు
ప్రత్తిపాడు సెంటర్ భవానీ వాసు
కాంప్లెక్ దగ్గర జరుగును.
ఈ కార్యక్రమంలో
తెలుగుదేశం, జనసేన,
బిజెపి పార్టీల నాయకులు,
కార్యకర్తలు, అభిమానులు
వేలాదిగా పాల్గొని
జయప్రదం చేయమనవి.
డా॥ పెమ్మసాని చంద్రశేఖర్
గుంటూరు పార్లమెంటు నియోజకవర్గ ఉమ్మడి ఎంపి అభ్యర్థి
CONNECT WITH PEMMASANI
Follow me on
/PemmasaniOfficial
/PemmasaniOfficial
/PemmasaniOfficial
/PemmasaniOnX

దిక్సూచి
DIKSUCHI

మంచోడని మన గురించి నలుగురూ చెప్పుకోవాలని అనుకోవడం సర్వ సాధారణం. సగటు మానవుడి సాధారణ కోర్కెగా కూడా దీన్ని చెప్పుకోవచ్చు. అయితే దీనికి సంబంధించిన ఆధునిక రూపమే లెటర్ ఆఫ్ రికమెండేషన్(ఎల్ఓఆర్). ఇక్కడ కాన్సెప్ట్ మంచోడని కాదు, విదేశీ విద్యా సంస్థలో సీటుకు అర్హుడు అని సిఫార్సు చేయాల్సి ఉంటుంది. అది తను చదువుకున్న సంస్థకు చెందిన ప్రొఫెసర్ల వంటి వారు అన్నమాట. మరీ ముఖ్యంగా విదేశాల్లో చదువుకోవాలంటే అవసరమైన పత్రాల్లో ఇది కీలకమైనది అని కూడా చెప్పవచ్చు.



విదేశాల్లో చదువుకు కీలకం
లెటర్ ఆఫ్ రికమండేషన్

విదేశాల్లో చదవాలని భావించే అభ్యర్థి కేరెక్టర్, డెడికేషన్, అకడమిక్ ఆప్టిట్యూడ్‌కి సంబంధించి విలువైన విషయాలను ఈ లెటర్ తెలియజేస్తుంది. కాలేజీ ప్రొఫెసర్లు, ఎంప్లాయర్లు మెంటార్లు, విభాగాధిపతులు ఇచ్చే ఈ లెటర్లతో అభ్యర్థి క్రెడిబిలిటీ పెరుగుతుంది, పోటీతత్వం కూడా తెలుస్తుంది. స్ట్రక్చర్ ఫార్మేట్‌కు తోడు సరైన ఉదాహరణలతో ఉండే లెటర్ ఒక వ్యక్తి స్థిరత్వం తదితరాలను తెలియజేస్తుంది. అకడమిక్ కెరీర్‌లో అభ్యర్థి సాధించిన గ్రేడ్స్, క్రెడిట్స్‌కు మించిన విషయాలు ఈ లెటర్‌లోనే వెల్లడి అవుతాయని కూడా చెప్పవచ్చు. కోరుకున్న కోర్సులో సీటు లభించేందుకు తోడ్పడుతుంది. అభ్యర్థికి ఉన్న విశ్వసనీయత, పోటీతత్వాన్ని పెంచడం ద్వారా సీటు పొందడానికి ఉన్న అవకాశాలు పెరుగుతాయి. పొందికగా తీర్చిదిద్దిన లెటర్ ఆఫ్ రికమండేషన్ నిజానికి విదేశాల్లో చదవాలని ఆకాంక్షించే అభ్యర్థి లక్ష్య సాధనలో ఇతోధికంగా తోడ్పడుతుంది.

ఎవరితో... ఎందుకు

లెటర్ ఆఫ్ రికమండేషన్‌ను ఎవరితో రాయించుకోవాలి అన్నది ఒక ప్రశ్న. వివిధ వర్గాల ద్వారా సమీకరించిన సమాచారాన్ని మదించుకుని మరీ ఆ వ్యక్తిని ఎంపిక చేసుకోవాలి. అలా సిఫార్సు చేయించుకోదగ్గ వ్యక్తుల్లో ప్రొఫెసర్ల నుంచి డిపార్ట్‌మెంట్ హెడ్ లేదా డీన్, ఉద్యోగం చేసి ఉంటే ఎంప్లాయర్, పరిశోధన పర్యవేక్షకుల వరకు అందరూ వస్తారు. మెంటార్లు, కోచ్‌లు, గైడెన్స్ కౌన్సెలర్లను కూడా పరిగణనలోకి తీసుకోవచ్చు. అభ్యర్థి నాయకత్వ పటిమ, టీమ్ వర్క్, కమ్యూనికేషన్ స్కిల్స్, పర్సనల్ డెవలప్‌మెంట్‌కు సంబంధించిన విషయాలను విస్తారంగా, విపులంగా, వివరంగా వీరు మాత్రమే ప్రస్తావించగలుగుతారు.

అకడమిక్, నాన్ అకడమిక్ అంశాల సమ్మిళితంగా ఉన్న రికమండేషన్ లెటర్, అభ్యర్థికి ఉన్న సామర్థ్యాలను సమగ్రంగా తెలియజేయగలుగుతుంది. రికమండ్ చేసే ప్రతి వ్యక్తి తనదైన కోణంలో అభ్యర్థి సదరు కోర్సు చేసేందుకు ఎలా, ఎందుకు అర్హుడో తెలియజేస్తారు. లెటర్ మాత్రం వ్యక్తిని ఉద్దేశించి అంటే పర్సనలైజ్ వ్యవహారంగా ఉన్నప్పుడు మాత్రమే పోటీలో ఎల్ఓఆర్ యూనిక్‌గా కనిపిస్తుంది. చివరగా అది అభ్యర్థిత్వానికి ఒక విద్యాసంస్థ ఓకే చెప్పడానికి బలమైన ప్రాతిపదికగానూ మారుతుంది.

కరెక్ట్ ఫార్మేట్

ఈ లెటర్‌కు సంబంధించినంతవరకు కోర్ ఎలిమెంట్ అంతా ఒక్కటే. ఒక అభ్యర్థి సీటు పొందేందుకు అవసరమైన సిఫార్సు అందులో ఉంటుంది. అయితే కోర్సును బట్టి చిన్నపాటి మార్పులు లెటర్ రాసే తీరులో ఉంటుందని గమనించాలి. ఫార్మేట్, సిఫార్సు చేసే వ్యక్తి - అందుకునే వ్యక్తి కాంటాక్ట్ సమాచారం తదితరాలు యథాతథం. లెటర్‌ను ఉద్దేశించిన వ్యక్తిని గౌరవప్రదంగా సంబోధించడం సహా సాధారణ విషయాలకు తోడు అందులోని కంటెంట్ అభ్యర్థితో తనకు ఉన్న సంబంధాన్ని తెలియజేయాలి. తనకు ఎంత కాలం నుంచి తెలుసు, ఇద్దరి మధ్య ఉన్న బాండింగ్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి. ఒకరకంగా అభ్యర్థి వ్యక్తిగత విషయాలకు సంబంధించి తనది భరోసా అన్న విధంగా ఉండాలి.

లెటర్ బాడీలో అభ్యర్థి అర్హతలు, సాధించిన విజయాలు, సంబంధిత అనుభవం, కోర్సులో చేర్చుకునేందుకు అర్హుడు అంటూ తెలియజేసే ఉదాహరణలు ఉండాలి. ఇదంతా చదివితే అభ్యర్థికి ఉన్న బలాలు, నైపుణ్యాలు, కేరక్టర్ తెలియడమే కాదు, ఎంపిక చేసేందుకు దోహదపడాలి. అభ్యర్థి విశ్వసనీయతను పెంచాలి. అలాగే లెటర్ చివరి పేరాలో ముందు చెప్పిన అంశాలను క్రోడీకరించాలి. ఇంకేమైనా సమాచారం అవసరమైతే అది కూడా అందించేందుకు తాను సిద్ధమని కూడా తెలియజేయాలి. లెటర్ రాసిన వ్యక్తి సంతకం, కాంటాక్ట్ సమాచారం చివర్లో ఉండాలి. ప్రొఫెషనల్ సైన్-ఆఫ్‌తో మొత్తం పద్ధతిగా ఉండాలి.

ఈ ఆరూ ముఖ్యం

- లెటర్ ఆఫ్ రికమండేషన్స్ ఎన్ని సమర్పించినప్పటికీ అవి అభ్యర్థిలో ఉండే వివిధ కోణాలను చెప్పగలగాలి. విజయాలు, పర్సనాలిటీ అకడమిక్ లేదా ఎక్స్‌ట్రాకరిక్యులర్ సక్సెస్‌ను తెలియజేయగలగాలి. ఉదాహరణకు పరిశోధన నైపుణ్యాలు ఒక లెటర్‌లో ఉంటే మరొక దానిలో తరగతి గదిలో అభ్యర్థి కనబరిచిన సామర్థ్యాలను తెలియజేయాలి.
- రికమండ్ చేసే వ్యక్తికి మీరు తెలిసినప్పటికి సంబంధిత బేసిక్ సమాచారాన్ని అభ్యర్థి అందించాలి. సీవీ, అకడమిక్ జీపీఏలు, ఎక్స్‌ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్, లెటర్ సబ్మిషన్‌కు డెడ్‌లైన్ తదితరాలు తెలియజేయాలి. అప్పుడే సదరు రికమెండర్ తన సిఫార్సును చక్కగా డ్రాఫ్ట్ చేయగలరు.
- ఆ లెటర్‌లో ప్రత్యేకించి కొన్ని సందర్భాలు, ఉపాఖ్యానాలు కూడా ఉండాలి. అభ్యర్థి లక్షణాలను తెలియజేసే విధంగా అవి ఉండాలి. లక్షణాలు, నైపుణ్యాలు తదితరాలను కేవలం ధ్రువీకరణలతో సరిపెట్టకూడదు. వాటికి సరైన ఉదాహరణలనూ జోడించాలి. రీసెర్చ్ ప్రాజెక్టుల్లో అనుభవాలు లేదంటే చోటుచేసుకున్న చర్చలను కూడా కలిపితే అభ్యర్థి క్రెడిబిలిటీ పెరుగుతుంది.
- ఆ లెటర్‌లో అభ్యర్థికి సంబంధించిన బలాలకు తోడు అకడమిక్ ప్రోగ్రెస్, డెవలప్‌మెంట్‌కూ తగు ప్రాధాన్యం ఇవ్వాలి. ఆ అంశాల్లో కచ్చితత్వాన్ని అడ్మిషన్ కమిటీ ఎవాల్యుయేట్ చేస్తుంది. బలహీనతలను ఎలా అధిగమిస్తారన్నది కూడా చూస్తుంది.
- లెటర్ డ్రాఫ్టింగ్‌లో సమతుల్యత పాటించాలి. అస్సలు ఏమీ లేకపోవడం లేదంటే పెద్ద ఎత్తున విషయాలను కుమ్మరించడం... రెండూ పనికిరావు. ప్రొఫెషనల్ అయినప్పటికీ పర్సనలైజ్ సిఫార్సులకు అడ్మిషన్ కమిటీ ప్రా ధాన్యం ఇస్తుంది. అందుకని ప్రతి లెటర్ దేనికది యూనిక్‌గా ఉండాలి. బేసిక్ ఫార్మాట్ నుంచి పక్కకు తప్పకుండానే కంటెంట్ తదితర విషయాల్లో తగు జాగురూకత పాటించాలి. మొత్తమ్మీద బ్యాలెన్స్ తప్పకుండా చూసుకోవాలి.
- ప్లగారిజాన్ని తప్పించాలి. మరొక లెటర్‌కు కాపీ కారాదు. ఒరిజినల్ అనిపించాలి. కాపీని సులువుగా పట్టేస్తారు. ముందునుంచీ చెబుతున్నట్టు లెటర్ ఒరిజినల్‌గా ఉండేలా చూ డాలి. అభ్యర్థిని తీసుకునేలా ఉండాలే తప్ప ఒక డూప్లికేట్ మాదిరిగా అనిపించి అసలుకే మోసం తెచ్చేలా ఉండకూడదు. అంటే కాపీ, పేస్ట్ పని మంచిది కాదని గుర్తించాలి.

ఈఎస్‌సీఐలో పీజీ డిప్లొమా

హైదరాబాద్, గచ్చిబౌలీలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా(ఈఎస్‌సీఐ)కు చెందిన స్కూల్ ఆఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టడీస్(ఎస్‌పీజీఎస్)- పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్(పీజీడీఎం) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇది రెండేళ్ల వ్యవధి గల ఫుల్ టైం ప్రోగ్రామ్. ఏడాదికి రెండు చొప్పున నాలుగు సెమిస్టర్లు ఉంటాయి. ఈ ప్రోగ్రామ్‌కు ఏఐసీటీఈ గుర్తింపు ఉంది. గ్రూప్ డిస్కషన్స్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా ప్రవేశాలు కల్పిస్తారు. ఎడ్యుకేషనల్ లోన్ సౌకర్యం ఉంది. మెరిట్ స్కాలర్‌షిప్స్, ప్లేస్‌మెంట్స్ కూడా ఉన్నాయి.

స్పెషలైజేషన్‌లు: ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మేనేజ్‌మెంట్, జనరల్ మేనేజ్‌మెంట్, ఇండస్ట్రియల్ సేఫ్టీ అండ్ ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్.

అర్హత వివరాలు: ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మేనేజ్‌మెంట్ స్పెషలైజేషన్‌కు ఇంజనీరింగ్/టెక్నాలజీ విభాగాల్లో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. జనరల్ మేనేజ్‌మెంట్ స్పెషలైజేషన్‌కు ఆర్ట్స్/కామర్స్/సైన్స్/మేనేజ్‌మెంట్ సబ్జెక్టులతో డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. ఇండస్ట్రియల్ సేఫ్టీ అండ్ ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ స్పెషలైజేషన్‌కు ఇంజనీరింగ్/టెక్నాలజీ విభాగాల్లో డిగ్రీ ఉత్తీర్ణులు; ఫిజిక్స్, కెమిస్ట్రీ, మేథమెటిక్స్ ప్రధాన సబ్జెక్టులుగా సైన్స్ డిగ్రీ పూర్తిచేసినవారు అప్లయ్ చేసుకోవచ్చు. డిగ్రీ స్థాయిలో కనీసం 50 శాతం మార్కులు ఉండాలి. క్యాట్/మ్యాట్/ఏటీఎంఏ/ఎక్స్‌ఏటీ/ఐసెట్ అర్హత పొంది ఉండాలి.

ముఖ్య సమాచారం
- **దరఖాస్తు ఫీజు:** రూ.1000
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** జూలై 31
- **వెబ్‌సైట్:** esci.edu.in, escihyd.org

ప్రపంచంలోనే తొలి థియేటర్ ట్రైనింగ్ సంస్థగా 'నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా'గా పేరుంది. 1959లో సంగీత నాటక అకాడమీ విభాగంగా ఈ సంస్థ ఆరంభమైం ది. 1975లో స్వతంత్ర ప్రతిపత్తిని పొందింది. కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ విభాగం నిధులతో ప్రస్తుతం పనిచేస్తోంది. తగు జాగ్రత్తలతో ఒక ప్రణాళిక ప్రకారం రూపొందించిన సిలబస్, శిక్షణతో పకడ్బందీగా సంస్థను నిర్వహిస్తున్నారు.

ప్రస్తుతం ఈ సంస్థ డ్రమటిక్ ఆర్ట్స్‌లో మూడేళ్ల కాలవ్యవధి కలిగిన డిప్లొమాకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ కోర్సులో చేరిన విద్యార్థులను యాక్టింగ్, డిజైన్, డైరక్షన్‌కు తోడు థియేటర్ సంబంధ డిసిప్లిన్స్‌లో ప్రొఫెషనల్స్‌గా తీర్చిదిద్దేందుకు ఉద్దేశించిన కోర్సు ఇది. ఈ ఏడాది జూలై 24 నుంచి కోర్సు ఆరంభమవుతుంది. సీట్లు 32 కాగా వీటిలో మూడింటిని విదేశీ విద్యార్థులకు కేటాయించారు. హిందీ ఇంగ్లీష్ మాధ్యమాల్లో బోధన ఉంటుంది.

అర్హత: ఏ డిసిప్లిన్‌లో అయినా మూడేళ్ల డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఆరు వేర్వేరు థియేటర్ ప్రొడక్షన్స్‌లో పాల్గొని ఉండాలి. అందుకు తగు ప్రూఫ్‌ని సమర్పించాలి. హిందీ/ ఇంగ్లీష్ భాషలు తెలిసి ఉండాలి. ఈ ఏడాది జూలై 1 నాటికి



ఎన్ఎస్‌డీలో డిప్లొమా

వయసు 18-30 మధ్య ఉండాలి. రిజర్వుడు వర్గాలకు నిబంధనల మేరకు సడలింపు ఉంటుంది.

ఎంపిక: ఇది రెండు దశలుగా ఉంటుంది. ప్రిలిమినరీ ఎగ్జామ్ ఉంటుంది. ఇందులో ఎంపికైన వారికి ఫైనల్ ఎగ్జామినేషన్ వర్క్‌షాప్ ఉంటుంది. దేశంలోని వివిధ నగరాల్లో వేర్వేరు తేదీల్లో ఈ రెండూ జరుగుతాయి. హైదరాబాద్‌లో మే 27న జరుగుతుంది. వివరాలు ఎన్ఎస్‌డీ వెబ్‌సైట్‌లోనూ ఉంటాయి. తుది ఎంపిక న్యూఢిల్లీలో ఉంటుంది. జూన్ 23 నుంచి 27 వరకు అంటే అయిదు రోజులు ఉంటుంది. దీనికి పిలిచిన అభ్యర్థులకు వారి సొంత ఊరి నుంచి ట్రావెల్ ఎక్స్‌పెన్సెస్‌కు తోడు డీఏ చెల్లిస్తారు. నిపుణులతో కూడిన కమిటీ వీరి ప్రతిభను పరిశీలించి తుది ఎంపిక జరుపుతుంది. ఫిజికల్ ఫిట్‌నెస్ తప్పనిసరి. అందుకు మెడికల్ టెస్ట్ కూడా ఉంటుంది.

కోర్సు వివరాలు: కోర్సు కాల వ్యవధి మూడేళ్లు కాగా ఆరు సెమిస్టర్లు ఉంటాయి. ఒక్కో సెమిస్టర్ 20 వారాల పాటు ఉంటుంది. మొదటి మూడు సెమిస్టర్లు కామన్. చివరి మూడు సెమిస్టర్లలో స్పెషలైజేషన్ ఉంటుంది. ఇందులో డిజైన్, డైరక్షన్‌లో మాత్రం అయిదుగురు విద్యార్థులకు మాత్రమే అవకాశం ఉంటుంది. కోర్సుకు ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.9,500 చెల్లిస్తారు.

దరఖాస్తు: ఫీజు రూ.50. **దరఖాస్తుకు ఆఖరు తేదీ:** మే 10

వెబ్‌సైట్: www.nsd.gov.in http://www.onlineadmission.nsd.gov.in

ఎన్‌పీసీఐఎల్‌లో ఎగ్జిక్యూటివ్ ట్రైనీలు

జాబ్ కార్నర్

ముంబయిలోని కేంద్రప్రభుత్వ రంగ సంస్థ న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(ఎన్‌పీసీఐఎల్) కింది విభాగాల్లో 400 ఎగ్జిక్యూటివ్ ట్రైనీ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. అర్హులైన అభ్యర్థులు ఏప్రిల్ 30 లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

ఎగ్జిక్యూటివ్ ట్రైనీ: 400 పోస్టులు. (ప్రస్తుత ఖాళీలు 396, బ్యాక్‌లాగ్ ఖాళీలు 4)

విభాగాలు: మెకానికల్, కెమికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, ఇన్‌స్ట్రుమెంటేషన్, సివిల్.

అర్హత: కనీసం 60 శాతం మార్కులతో సంబంధిత ఇంజనీరింగ్ విభాగంలో బీఈ, బీటెక్, బీఎస్సీ/ ఇంటిగ్రేటెడ్ ఎంటెక్ ఉత్తీర్ణులై ఉండాలి.

NPCIL

వయసు: ఏప్రిల్ 30 నాటికి 26 సంవత్సరాలు మించకూడదు.

ప్రారంభ వేతనం: నెలకు రూ.56,100

ఎంపిక: గేట్ 2022/ 2023/ 2024 స్కోర్, ఇంటర్వ్యూ తదితరాల ఆధారంగా ఎంపిక చేస్తారు.

దరఖాస్తు రుసుము: రూ.500(ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, మహిళా అభ్యర్థులకు ఫీజు చెల్లింపు నుంచి మినహాయింపు ఉంటుంది.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేదీ: ఏప్రిల్ 30

వెబ్‌సైట్: https://npcilcareers.co.in/MainSiten/default.aspx

'దిక్సూచి' వెబ్ పేజీలో..
సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.
లేదా ఈ కింది యూఆర్ఎల్
https://ejyothy.com/N2VHWUUలో చదవండి.

నవ్య | చిత్రజ్యోతి

అసలైన రామాయణాన్ని తీయబోతున్నాం
- యశ్



ఇప్పటివరకూ పలు భారతీయ భాషల్లో రామాయణంపై ఎన్నో చిత్రాలు వచ్చాయి. వాటిల్లో ఎన్నో అభూత కల్పనలు, వక్రీకరణలు, మార్పులు చోటు చేసుకున్నాయి. క్రియేటివ్ ఫ్రీడమ్ పేరుతో రచయితలు, దర్శకులు చేసిన ప్రయోగాల వల్ల కొన్ని సినిమాలు అపఖ్యాతిని మూటగట్టుకున్నాయి. వాటన్నింటికీ భిన్నంగా నిజమైన రామాయణాన్ని వెండితెరపైకి తెచ్చేందుకు తాము సిద్ధమవుతున్నామని హీరో యశ్ చెప్పారు. ఆయన సొంత నిర్మాణ సంస్థ మాన్స్టర్ మైండ్ క్రియేషన్స్, నిర్మాత నమిత్ మల్హోత్రాకు చె ందిన ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్ సంయుక్తంగా రామాయణాన్ని నిర్మించబోతున్నారు. నితీశ్ తివారి దర్శకత్వం వహిస్తున్నారు. 'ఇప్పటి వరకూ చాలా రామాయణాలు వెండితెరపైన వచ్చినా అందులో పూర్తిగా రామాయణం ఆధారంగా తెరకెక్కిన చిత్రం ఏది అనేది తెలియదు. కానీ మేం ఇప్పుడు అసలైన రామాయణాన్ని తీయబోతున్నాం' అని యశ్ శుక్రవారం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'రామాయణం చేస్తే బాగుంటుందని నమిత్, నేను చాలా సార్లు అనుకున్నాం. కానీ అంత పెద్ద సబ్జెక్ట్‌ను తీయాలంటే బడ్జెట్ సరిపోదు. అందుకు నేను కూడా సహ నిర్మాతగా చేరాను. రామాయణానికి నా మనసులో ప్రత్యేక స్థానం ఉంది. దానికోసం ఎంతైనా కష్టపడతాను. అందులో ఉన్న భావోద్వేగాలు, విలువలు గురించి ప్రపంచం అంతా చాటాలి. డీఎన్ఈజీ విజువల్ ఎఫెక్ట్స్ ద్వారా ఇప్పటివరకూ చూడని సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ను ప్రేక్షకులకు అందించబోతున్నాం' అని చెప్పారు. రామాయణం లాంటి గొప్ప ప్రాజెక్ట్‌ను ప్రపంచస్థాయి వేదికలపైకి తీసుకెళ్లాలంటే యశ్ లాంటి వారికే సాధ్యం అని నమిత్ మల్హోత్రా చెప్పారు. అయితే ఈ సినిమాలో యశ్ నటుడిగా ఏ పాత్రలో కనిపించనున్నారనే విషయాన్ని బయటపెట్టలేదు. గతంలో ఆయన రావణుడి పాత్రలో కనిపించనున్నట్లు వార్తలు వచ్చాయి. రణబీర్ కపూర్, సాయిపల్లవి సీతారాములుగా కనిపించనున్నారని టాక్. 'కేజీయఫ్' సిరీస్‌తో హీరోగా స్టార్‌డమ్ దక్కించుకున్నారు యశ్. ప్రస్తుతం ఆయన 'టాక్సిక్' అనే చిత్రం చేస్తున్నారు.

యూనిక్ కాన్సెప్ట్‌తో



'వైశాలి' చిత్రాన్ని అందించిన హీరో ఆది పినిశెట్టి, దర్శకుడు అరివళగన్‌ల కాంబినేషన్‌లో వస్తున్న మరో చిత్రం 'శబ్దం'. ఈ సినిమా టీజర్‌ను విక్టరీ వెంకటేశ్ శుక్రవారం విడుదల చేశారు. హీరో ఆది ఒక హాంటెడ్ హౌస్ దగ్గర కొన్ని వింత సంఘటనలు జరిగినప్పుడు విచిత్రమైన శబ్దాలను రికార్డ్ చేయడం కనిపిస్తుంది. ఒక యూనిక్ కాన్సెప్ట్‌తో దర్శకుడు ఈ టీజర్‌ను టెరిఫిక్‌గా ప్రజెంట్ చేశారు. 'వైశాలి'లో రెయిన్ బేస్డ్ సీన్లు చాలా ఉండగా, 'శబ్దం'లోని అధిక శాతం సీన్లను ముంబై, మున్నార్, చెన్నై వంటి పర్యాటక ప్రదేశాల్లో చిత్రీకరించారు. అలాగే ఈ సినిమా కోసం 120 ఏళ్ల నాటి లైబ్రరీ సెట్ వేయడం విశేషం. సిమ్రన్, లైలా, లక్ష్మీ మీనన్, రెడిన్ కింగ్స్లీ తదితరులు నటించిన ఈ చిత్రం విడుదల తేదీని త్వరలో ప్రకటిస్తామని నిర్మాత సెవన్ జీ శివ చెప్పారు. తెలుగు, తమిళ భాషల్లో ఈ సినిమా విడుదల కానంది.

చాలా రోజుల తర్వాత డాన్స్ చేశా
- వరలక్ష్మీ శరత్‌కుమార్



వరలక్ష్మి శరత్‌కుమార్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'శబరి'. అనిల్ కాట్జ్ దర్శకత్వంలో మహేంద్రనాథ్ కూండ్ల నిర్మించారు. తెలుగు, హిందీతో పాటు పలు భారతీయ భాషల్లో మే 3న విడుదలవుతోంది. శుక్రవారం చిత్ర బృందం ట్రైలర్ విడుదల కార్యక్రమాన్ని నిర్వహించింది. తెలుగు ట్రైలర్‌ను హీరో వరుణ్‌సందేశ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వరలక్ష్మీ శరత్‌కుమార్ మాట్లాడుతూ 'తెలుగులో తొలి సారి కథానాయిక ప్రాధాన్య చిత్రం చేశాను. మా నిర్మాత కథను నమ్మి రాజీపడకుండా సినిమా చేశారు. చాలా రోజుల తర్వాత ఈ సినిమాలో డాన్స్ చేశా' అన్నారు.

అటు కృష్ణమ్మ... ఇటు దుర్గమ్మ

ఎటువంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా కేవలం ప్రతిభతో ఒక్కో మెట్టూ ఎక్కుతూ మంచి నటుడిగా పేరు తెచ్చుకున్న సత్యదేవ్ తాజా చిత్రం 'కృష్ణమ్మ' రస్టిక్ బ్యాక్‌డ్రాప్‌లో యాక్షన్ మూవీగా రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం మే 3న విడుదల కానుంది. వీవీ గోపాలకృష్ణ దర్శకుడు. ప్రముఖ దర్శకుడు కొరటాల శివ సమర్పణలో కృష్ణ కొమ్మాలపాటి నిర్మిస్తున్నారు.



ఈ సినిమా నుంచి 'దుర్గమ్మ' అనే సెలబ్రేషన్ సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. అనంత శ్రీరామ్ రాసిన ఈ పాటను సాకేత్ కొమండూరి పాడారు. కాలాభైరవ స్వరాలు సమకూర్చారు. నవరాత్రుల సమయంలో దుర్గమ్మ ముందు హీరో సంతోషంగా ఆడి పాడే పాట ఇది. అతీరా రాజ్ హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రంలో లక్ష్మణ్, కృష్ణ, అర్చన, రఘు కుంచె, నందగోపాల్ ఇతర ముఖ్యతారాగణం.

ఆస్పత్రిలో చేరిన సాయాజీ షిండే



పలు చిత్రాల్లో విలన్‌గా నటించిన సాయాజీ షిండేకు తీవ్రమైన ఛాతి నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ఆయన్ని హుటాహుటిగా మహారాష్ట్రలోని సతారా ఆస్పతిలో చేర్పించారు. పలు వైద్య పరీక్షల అనంతరం గుండెకు రక్తాన్ని సరఫరా చేసే నాళాలు బ్లాక్ అయ్యాయని వైద్యులు గ్రహించారు. వెంటనే ఆయనకు యాంజియోప్లాస్టీ చేశారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. త్వరలోనే డిస్చార్జి చేస్తామన్నారు.

మహారాష్ట్రకు చెందిన సాయాజీ నటుడిగా తెలుగు వారికి సుపరిచితుడే. వచ్చీ రాని తెలుగులో ఆయన డైలాగులు పలికే విధానం ప్రేక్షకులను బాగా నవ్విస్తుంది. హిందీ, మరాఠీ చిత్రాల్లో నటించిన సాయాజీ దక్షిణాదిన కూడా పలు సినిమాల్లో కీలక పాత్రలు పోషించారు.

కార్తికేయ... వాయు వేగం


కార్తికేయ గుమ్మకొండ కథానాయకుడిగా ప్రశాంత్‌రెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రానికి టైటిల్ ఖరారైంది. 'భజే వాయువేగం' అనే టైటిల్‌ను చిత్రబృందం ఖరారు చేసింది. శుక్రవారం మహేశ్‌బాబు సోషల్ మీడియా ద్వారా ఈ చిత్రం టైటిల్, ఫస్ట్‌లుక్ మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో క్రికెట్ బ్యాట్‌తో కార్తికేయ పరుగు తీస్తుండగా, నేపథ్యంలో కరెన్సీ ఎగురుతూ కనిపించింది. టైటిల్, పోస్టర్ సినిమాపై ఆసక్తిని పెంచేలా ఉన్నాయి, సినిమా ఘన విజయం అందుకోవాలి అని మహేశ్‌బాబు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.



.ఈ చిత్రాన్ని త్వరలో ప్రేక్షకుల ముందుకు తెచ్చేందుకు నిర్మాణ సంస్థ యూవీ కాన్సెప్ట్స్ సన్నాహాలు చేస్తోంది. ఐశ్వర్యమీనన్ కథానాయికగా నటిస్తున్నారు. 'హ్యాపీడేస్' ఫేమ్ రాహుల్ టైసన్ ముఖ్యపాత్రను పోషిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం: రధన్. సినిమాటోగ్రఫీ: ఆర్. డి రాజశేఖర్

రాజ్ తరుణ్ క్రైమ్ కామెడీ

రాజ్ తరుణ్, రాశీ సింగ్ హీరోహీరోయిన్లుగా నటించే కొత్త చిత్రం షూటింగ్ శుక్రవారం ఉదయం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. రమేశ్ కుడుముల ని దర్శకుడిగా పరిచయం చేస్తూ మురళీధర్ రెడ్డి, కెబిటిఎస్ శ్రీనివాస్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. హీరో హీరోయిన్లపై చిత్రీకరించిన ముహూర్తపు షాట్‌కు దర్శకుడు ప్రవీణ్ సత్తారు కెమెరా స్విచ్ ఆన్ చేయగా, మరో దర్శకుడు మారుతి తొలి క్లాప్ ఇచ్చారు. తొలి షాట్‌కు నక్కిన త్రినాథరావు గౌరవ దర్శకత్వం వహించారు.



ఈ సందర్భంగా ఏర్పాటైన ప్రెస్‌మీట్‌లో దర్శకుడు మాట్లాడుతూ 'ఈ నెల 15 నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమవుతుంది. అక్టోబర్‌లో విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నాం. ఇది క్రైమ్ కామెడీ. 'స్వామి రారా', 'అంధధూన్' చిత్రాల తరహాలో ఉంటుంది' అని తెలిపారు. నిర్మాతల్లో ఒకరైన శ్రీనివాస్ మాట్లాడుతూ 'కథ అద్భుతంగా వచ్చింది. మీ అందరికీ నచ్చుతుంది' అన్నారు. 'నా ఫేవరెట్ జానర్ క్రైమ్ కామెడీ. చాలా మంచి కథ. మీ అందరి ఆశీస్సులు కావాలి' అన్నారు రాజ్ తరుణ్. ఈ చిత్రానికి సంగీతం: శేఖర్ చంద్ర, డీఓపి: ఆదిత్య జవ్వాడి, ఎడిటింగ్: ప్రవీణ్ పూడి.

'చిత్రజ్యోతి'లో మరిన్ని ఆసక్తికర కథనాల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్
https://ejyothy.com/Bw03CGf
లో చదవండి.



న్యూ ఏజ్ సినిమా
దిల్‌రాజు

ఆశిష్, వైష్ణవిచైతన్య నటించిన చిత్రం 'లవ్ మీ'. ఇఫ్ యు డేర్ ఉప శీర్షిక. అరుణ్ భీమవరపు దర్శకత్వం వహించారు. శిరీశ్, దిల్‌రాజు సమర్పణలో హర్షిత్‌రెడ్డి, నాగమల్లిడి, హన్షిత నిర్మించారు. 'లవ్ మీ' చిత్రం ఈ నెల 25న విడుదలవుతోంది. ఇటీవల ఈ మూవీ ఆడియో వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మాత దిల్‌రాజు మాట్లాడుతూ "సరికొత్త కథాంశంతో వస్తున్న ఈ న్యూ ఏజ్ సినిమా అందరినీ ఆకట్టుకుంటుంది" అన్నారు. డైరెక్టర్ అరుణ్ భీమవరపు మాట్లాడుతూ "ఈ సినిమాకు వస్తున్న పాజిటివ్ వైబ్స్ చూసి సంతోషంగా ఉంది" అని అన్నారు. హీరో ఆశిష్ మాట్లాడుతూ "ఈ సినిమాలోని లవ్, హారర్, సస్పెన్స్ ఎలిమెంట్స్ అందరికీ మంచి థ్రిల్ ఇస్తాయి" అని అన్నారు. నటి వైష్ణవిచైతన్య మాట్లాడుతూ "డిఫరెంట్ లవ్ స్టోరీ ఇది" అని చెప్పారు. చిత్ర నిర్మాత హన్షిత మాట్లాడుతూ "ఎప్పుడైనా, ఎవరైనా గోస్ట్‌ని లవ్ చేశారా? లవ్ చేయండి. మీకు తప్పకుండా నచ్చుతుంది" అని చెప్పారు.

కిడ్నాప్ డ్రామా



చైతన్యారావు, సునీల్, శ్రద్ధా దాస్, మాళవిక సతీశన్ ప్రధాన పాత్రలు పోషించిన 'పారిజాత పర్వం' చిత్రం ఈ నెల 19న విడుదల కానుంది. సంతోష్ కంభంపాటి దర్శకత్వంలో మహీధర్ రెడ్డి , దేవేష్ నిర్మించిన హిలేరియస్ క్రైమ్ కామెడీ చిత్రమిది. ఈ సినిమా ట్రైలర్‌ను యాంకర్ సుమ లాంచ్ చేశారు. 'కేక్ కట్ చేసేటప్పుడు లైట్స్ ఆర్పుతారట. మళ్లీ లైట్స్ వేసే లోపు కేక్‌తో పాటు వాళ్ల ఆవిడ కూడా మన బండిలో ఉండాలి' అని కిడ్నాప్ ప్లాన్‌ను సునీల్ తన గ్యాంగ్‌కు వివరిస్తుండగా మొదలైన ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది.

'కిడ్నాప్ ఈజ్ యాన్ ఆర్ట్' అనే ట్యాగ్ లైన్‌ను జస్టిఫై చేస్తూ ఇందులో చూపించిన సన్నివేశాలు హిలేరియస్‌గా ఉన్నాయి. చైతన్యా రావు, సునీల్, శ్రద్ధా దాస్.. ఈ మూడు పాత్రల చుట్టూ నడిపిన కిడ్నాప్ డ్రామా ఇది. విజువల్స్, నిర్మాణ విలువలు బాగున్న ఈ ట్రైలర్ సినిమా మీద ఆసక్తిని మరింత పెంచింది.

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

గుంటూరు జిల్లా వార్తలు

7

శనివారం 13 ఏప్రిల్ 2024



రేపల్లె సభకు హాజరైన జనసందోహం





కొల్లూరులో మహిళల అభివాదం



రేపల్లెలో మిద్దెలపై అభిమానులు







కొల్లూరులో ప్రసంగిస్తున్న చంద్రబాబు, పక్కన ఆనందబాబు, కృష్ణప్రసాద్

జన నీరాజనం

- కొల్లూరు, రేపల్లె ప్రజాగళం జనసంద్రం
- వేమూరు, రేపల్లెలో చంద్రబాబు రోడ్ షో
- మహిళల హారతులు.. భారీ గజమాలలతో స్వాగతం
- వెయ్యి ద్విచక్ర వాహనాలు, 500 కార్లతో కార్యకర్తల ర్యాలీ

కొల్లూరు, రేపల్లె, ఏప్రిల్ 12: బారులు తీరిన జనం.. మెద్దెలెక్కిన అభిమానం.. జయజయ ధ్వానాలు.. కేరింతలు.. పూల వర్షం.. మహిళల హారతులు.. భారీ గజమాలలతో స్వాగతాల మధ్య ప్రజాగళం దద్దరిల్లింది. టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు, వేమూరు, రేపల్లె నియోజకవర్గ ప్రజల నీరాజనాల మధ్య శుక్రవారం చంద్రబాబు పర్యటన సాగింది. చంద్రబాబు రోడ్డుషోకి ప్రజలు భారీగా తరలివచ్చి అధినేతకు స్వాగతం పలికారు. బహిరంగ సభా ప్రాంగణాలు జనహోరుతో నిండిపోయాయి. తొలుత ప్రత్యేక హెలికాప్టర్‌లో కొల్లూరుకు చేరుకున్న చంద్రబాబు వేమూరు వరకు రోడ్‌షోలో పాల్గొన్నారు. వెయ్యి ద్విచక్ర వాహనాలు, 500 కార్లతో పార్టీ శ్రేణులు ర్యాలీ నిర్వహించారు. క్రాప, మొసలిపాడు వద్ద మహిళలు హారతులతో చంద్రబాబుకు స్వాగతం పలికారు. కొల్లూరులో భారీ గజమాలతో సత్కరించారు. కొల్లూరు సభలో ఉమ్మడి గుంటూరు జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టీనా దంపతులు చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరారు. అనంతరం రేపల్లెకు బయల్దేరిన చంద్రబాబుకు పెనుమూడి రోడ్డులో మహిళలు హారతులు ఇచ్చి గుమ్మడికాయలతో దిష్టితీశారు. అంకమ్మచెట్టు, మసీదు, రింగు రోడ్డు, పద్మావతి సెంటర్ మీదగా రేపల్లెలో సభా ప్రాంగణానికి చంద్రబాబు చేరుకుని అక్కడ అశేషంగా ఉన్న ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి, వేమూరు అభ్యర్థి నక్కా ఆనందబాబు, బాపట్ల లోక్‌సభ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్, రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్, బాపట్ల లోక్‌సభ టీడీపీ అధ్యక్షుడు ఏలూరి సాంబశివరావు, అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకట సుబ్బయ్య, ఎమ్మెల్సీ చిరంజీవులు, జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, చీరాల అభ్యర్థి కొండయ్య, టీడీపీ నేతలు నన్నపనేని రాజకుమారితో పాటు పంతాని మురళీధరరావు, గూడపాటి శ్రీనివాసరావు తాతా ఏడుకొండలు, నియోజకవర్గ సమన్వయకర్త మత్తి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

- రేపల్లెలో అనగాని సత్యప్రసాద్‌ను రెండు సార్లు అధిక మెజార్టీతో గెలిపించారని, మూడోసారి గతం కంటే డబుల్ మెజార్టీతో గెలిపించాలని చంద్రబాబు తెలిపారు. కృష్ణప్రసాద్ ఐపీఎస్ అధికారిగా 30 ఏళ్లు ప్రజల కోసం పని చేస్తే.. వైసీపీ లోక్‌సభ అభ్యర్థి రాజధానిలో ఇసుక, రోడ్లు, పైప్‌లైన్లు దోచుకుతినే వ్యక్తి అన్నారు.

గంజాయి హబ్‌గా రాష్ట్రం : ఆనందబాబు

రాష్ట్రాన్ని మాదక ద్రవ్యాల నిలయంగా మార్చిన ఘనుడు జగన్మోహనరెడ్డి అన్నారు. ఎన్నికల ముందు మద్యపాన నిషేధం పేరుచెప్పి మద్యం వ్యాపారం చేస్తున్న జగన్‌కు ఓట్లడిగే హక్కుందా అని ప్రజలే నిలదీయాలన్నారు. రాష్ట్రంలో డిస్టిలరీలు చేజిక్కించుకుని జగనే వ్యాపారం చేస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని రాజధాని లేని రాష్ట్రంగా మార్చాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. నమ్మిన ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను అధఃపాతాళానికి తొక్కిన జగన్‌రెడ్డికి బుద్ధి చెప్పాలన్నారు. తిరోగమించిన రాష్ట్ర అభివృద్ధి సుదీర్ఘ అనుభవశాలి, దార్శినికుడైన చంద్రబాబుతోనే సాధ్యమని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. ఇప్పటికే ప్రజలకు ఈ విషయం అర్థమైందని, ఎన్నికలు ఎప్పుడు వస్తాయా, రాక్షస పాలన అంతమొందించాలని ఎదురు చూస్తున్నారన్నారు. నాలుగు దఫాలుగా తాను ప్రజలకు సేవ చేసుకుంటున్నానని, కిందటిసారి గెలిచిన వైసీపీ ఎమ్మెల్యే ఇక్కడ దోచేసి ఆరు నెలల ముందే పలాయనం చిత్తగించి పారిపోయాడన్నారు. ఇప్పుడు దండుపాళ్యం బ్యాచిని జగన్ దించాడని, ఆలోచించి ఓట్లు వేయాలని కోరారు.

లక్ష్యసాధకుడు చంద్రబాబు : కృష్ణప్రసాద్

హైదరాబాద్ అభివృద్ధి చెందడం వల్ల ప్రస్తుతం లక్షల మంది ఉపాధి పొందుతున్నారని అందుకు కారణం చంద్రబాబేనన్నారు. అలాంటి బంగారు అవకాశాలు మన ప్రాంతంలో రావాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. లక్ష్యసాధకుడైన చంద్రబాబు పాలన రాష్ట్రానికి ఎంతో అవసరమన్నారు. సంక్షేమం, అభివృద్ధి, ప్రగతి ఈ మూడింటిని ముందుకు నడిపించగల సమర్థవంతమైన నాయకుడు చంద్రబాబు అన్నారు. మ్యానిఫెస్టోలోని ఆరు అంశాలలో మూడు అంశాలు ప్రధానంగా మహిళలకు ప్రయోజనకరమైనవన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం కృషి చేస్తున్న చంద్రబాబుకు తిరిగి పట్టం కట్టాలన్నారు.



రేపల్లెలో ప్రసంగిస్తున్న చంద్రబాబు, పక్కన కృష్ణప్రసాద్, అనగాని సత్యప్రసాద్

చంద్రబాబును గుర్తించాలి

: ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్

75 ఏళ్ల వయసులో కూడా ప్రజల కోసం 25ఏళ్ల కుర్రాడిలా చంద్రబాబు పడుతున్న తపనను ప్రజలు గుర్తించాలన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసే చంద్రబాబు ఎక్కడ, రాష్ట్రాన్ని ఎక్కడికక్కడ దోచుకుతిని ప్రజలను పీడించే జగన్ ఎక్కడ అని ప్రశ్నించారు. జగన్ పాలనలో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్ళిందన్నారు.



బాలికలు.. భళా

- ఇంటర్ ఫలితాల్లో అమ్మాయిలదే పైచేయి
- 87 శాతంతో ద్వితీయ స్థానంలో గుంటూరు జిల్లా

గుంటూరు(విద్య), నరసరావుపేట, బాపట్ల టౌన్, ఏప్రిల్ 12: ఇంటర్ బోర్డు శుక్రవారం విడుదల చేసిన పరీక్షా ఫలితాల్లో ఉమ్మడి గుంటూరు జిల్లాలో బాలికలు భళా అనిపించారు. ఉత్తీర్ణతలో అబ్బాయిల కంటే అమ్మాయిలే అగ్రస్థానంలో నిలిచారు. 87 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్ర స్థాయిలో గుంటూరు జిల్లా విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచారు. ఇక పల్నాడు జిల్లాలో 73, బాపట్ల జిల్లాల్లో 71 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. గుంటూరు జిల్లాలో ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 26007 మంది హాజరుకాగా 22673 మంది(87 శాతం) పాసయ్యారు. 13,515 మంది బాలురకు 11,585 మంది(86 శాతం), 12,492 మంది బాలికలకు 11088 మంది(89శాతం) ఉత్తీర్ణత సాధించారని ఇంటర్‌బోర్డు ఆర్ఐఓ జుబేర్ తెలిపారు. ప్రథమ సంవత్సరం పరీక్షలకు 30,306 మంది హాజరుకాగా 24,536 మంది(81శాతం) ఉత్తీర్ణులయ్యారు. 16,429 మంది బాలురకు 12,937 మంది, 13,877 మంది బాలికలకు 11,599 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సరం వృత్తి విద్యా కోర్సుల పరీక్షకు 868 మంది హాజరుకాగా వారిలో 503 మంది (58 శాతం) ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ పరీక్షలకు 946 మంది హాజరుకాగా వారిలో 604 మంది(64 శాతం) ఉత్తీర్ణులయ్యారు.

- పల్నాడు జిల్లాల్లో 12,087 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వారిలో 8,870 మంది ఉత్తీర్ణత సాధించారని డీఐఈవో నీలావతి తెలి పారు. 73 శాతం ఉత్తీర్ణతతో జిల్లా రాష్ట్ర స్థాయిలో 14వ స్థానంలో నిలిచింది. ప్రథమ సంవత్సరం పరీక్షలకు 13,651 మంది హాజరు కాగా వారిలో 8,874 మంది విద్యార్థులు పాసయ్యారు. 65 శాతం ఉత్తీర్ణతతో జిల్లా 12వ స్థానంలో నిలిచింది.
- ఇంటర్మీడియట్ ఫలితాల్లో బాపట్ల జిల్లా వెనుకబడింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫలితాలు జిల్లాలో మరింత దారుణంగా ఉన్నాయి. ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 7985 మంది హాజరుకాగా వారిలో 5709 మంది ఉత్తీర్ణులయ్యారు. 71 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో జిల్లా 17వ స్థానం దక్కించుకుంది. ప్రథమ సంవత్సరం పరీక్షలకు 8230 మంది హాజరు కాగా వారిలో 5010 మంది ఉత్తీర్ణత సాధించారు. 61 శాతం ఉత్తీర్ణత నమోదుకాగా రాష్ట్రంలో జిల్లా 14వ స్థానంలో నిలిచింది.

అభివృద్ధి, సంక్షేమమే.. టీడీపీ లక్ష్యం

- హామీ ఇచ్చినట్లు వరికపూడిశెల ప్రాజెక్టు పూర్తి
- ఓటుతో దుర్మార్గపు వైసీపీ పాలనను అంతం చేయాలి
- టీడీపీ, జనసేన, బీజేపీ జెండాలు వేరైనా అజెండా ఒక్కటే
- నిజం గెలవాలి యాత్రలో నారా భువనేశ్వరి
- రేమిడిచర్లలో షేక్ హుస్సేన్ కుటుంబానికి పరామర్శ

బొల్లాపల్లి, ఏప్రిల్ 12: రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమమే.. టీడీపీ లక్ష్యం అని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి తెలిపారు. బొల్లాపల్లి మండలం రేమిడిచర్ల గ్రామంలో నిజం గెలవాలి యాత్ర శుక్రవారం జరిగింది. చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక గుండెపోటుతో మృతి చెందిన గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్‌సాహెబ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం వారి కుటుంబానికి ధైర్యం చెప్పి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం అక్కడకు వచ్చిన ప్రజలను ఉద్దేశించి భువనేశ్వరి మాట్లాడుతూ వినుకొండ నియోజకవర్గంలో లోకేశ్ పాద యాత్ర సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు వరికపూడిశెల ప్రాజెక్టును ఉమ్మడి ప్రభుత్వంలో పూర్తి చేసి పల్నాడువాసులకు సాగు, తాగు నీరు అందిస్తామన్నారు. వైసీపీని నమ్ము కున్న ప్రజలు పూర్తిగా మో సపోయారని, నిత్యావసరాల ధరలు, కరెంటు, ఆర్టీసీ చార్జీలు, ఇంటి పన్నులు పెరిగి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్ర జలకు కనీసం గుక్కెడు మంచి నీళ్లు కూడా ఇవ్వలేని దౌర్భాగ్యపు ప్ర భుత్వం అధికారంలో ఉంద న్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా కొనసాగి ఉంటే నవ్యాంధ్ర చాలారంగాల్లో ముందుండేదన్నారు. చంద్రబాబు కష్టపడి తెచ్చిన పలు కంపెనీలను వైసీపీ పాలకులు కక్షకట్టి రాష్ట్రం నుంచి తరిమేసి ప్రజల జీవితాలతో చెలగాట మాడుతున్నారన్నారు. ఓటు అనే ఆయుధంతో దుర్మార్గపు వైసీపీ పాలనను అంతం చేయాలన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ జెండాలు వేరైనా అజెండా ఒక్కటేనని, ప్రజాప్రభుత్వాన్ని స్థాపించడమే ఈ పార్టీల లక్ష్యమని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిన సంక్షేమ పథకాలను తిరిగి పునరుద్ధరిస్తారని ఆమె హామీ ఇచ్చారు.



హుస్సేన్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న నారా భువనేశ్వరి

ఆలోచించి ఓటు వేయాలి..

కుటుంబం, భవిష్యత్ తరం ఎలా బతుకుతుంది.. ఎవరు వస్తే మే లు జరుగుతుంది.. అని ప్రజలంతా ఆలోచించి ఓటు వేయాలని భువనేశ్వరి పిలుపునిచ్చారు. ఒక్క ఛాన్స్ అంటూ నమ్మించి అధికా రంలోకి వచ్చిన జగన్ ప్రజల నెత్తిన చెయ్యి పెట్టి వారి కొంపలు ముంచుతున్నారన్నారు. ప్రజలంతా జగన్‌కు మరో ఛాన్స్ ఇవ్వకుండా ఓటుతో రాక్షస ప్రభుత్వాన్ని సాగనంపి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రజల కోసం పని చేసే ప్రభుత్వాన్ని, ప్రజల కోసం ఆలోచించే నాయకుడ్ని ఎన్నుకోవాలని సూచించారు. ఈ పర్య టనలో ఆమె వెంట జీవీ ఆంజనేయులు, ఆయన సతీమణి గోను గుంట్ల లీలావతి, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, నాయకులు పెమ్మసాని నాగేశ్వరరావు, గోవిందునాయక్, తిప్పిశెట్టి వెంకటే శ్వర్లు, వాసుదేవరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, అర్థలపూడి శ్రీనివాసరావు, దాసరి కోటేశ్వరరావు, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుంటూరు రూరల్ వార్తలు

◆ మంగళగిరి ◆ తాడికొండ ◆ ప్రత్తిపాడు



ప్రత్తిపాడులో చంద్రబాబు సభ ఏర్పాట్లపై చర్చిస్తున్న బూర్ల రామాంజనేయులు

నేడు ప్రత్తిపాడుకు చంద్రబాబు

ప్రత్తిపాడు, ఏప్రిల్ 12: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు శనివారం ప్రత్తిపాడు రానున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ప్రత్తిపాడు నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ప్రజాగళం సభలో ఆయన ప్రసంగించనున్నారు. ప్రత్తిపాడు ప్రధాన రహదారిలో సినిమా హాలు సెంటర్‌లో భవాని వాసు కాంప్లెక్స్ వద్ద సభావేదిక ఏర్పాటు చేయనున్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బూర్ల రామాంజనేయులు ఏర్పాట్లు పరిశీలించారు. ముందుగా పార్టీ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి చంద్రబాబు సభను విజయవంతం చేయాలని రామాంజనేయులు పిలుపు నిచ్చారు. అన్ని గ్రామాల నాయకులతో మాట్లాడారు.

జగన్‌ను తరిమి కొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు

జగన్‌ను రాష్ట్రం నుండి తరిమి కొట్టేందుకు ప్రజలంతా ఎదురు చూస్తున్నారని ప్రత్తిపాడు కూటమి అభ్యర్థి బూర్ల రామాంజనేయులు అన్నారు. ప్రత్తిపాడు టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వైసీపీ పాలనలో ప్రజా వ్యతిరేకత వ్యక్తం అవుతుందన్నారు. గుంటూరు ఛానల్ పొడిగింపుతో పాటు, నల్లమడ వాగు ఆధునికీకరణ, ప్రత్తిపాడులో సెంట్రల్ లైటింగ్ పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ పరిశీలకురాలు వందనాదేవి, జనసేన నియోజకవర్గ కన్వీనర్ కొర్రపాటి నాగేశ్వరరావు, బీజేపీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ కన్నా రవిదేవరాజు, గింజుపల్లి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు గింజుపల్లి శివరామప్రసాద్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



తెనాలి శ్రావణ్ కుమార్‌ను సన్మానిస్తున్న వేములూరిపాడు టీడీపీ నాయకుల

వైసీపీ నుంచి టీడీపీలోకి చేరిక

ఫిరంగిపురం, ఏప్రిల్ 12 : మండలంలోని వేములూరిపాడు గ్రామంలో తాడికొండ కూటమి అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో 10వ వార్డు మెంబరు జే పద్మ, 50 కుటుంబాలు శ్రావణ్ కుమార్ సమక్షంలో శుక్రవారం టీడీపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి టీడీపీ కండువాలు కప్పి శ్రావణ్ కుమార్ ఆహ్వానించారు. ఈసందర్భంగా తెనాలి శ్రావణ్‌కుమార్‌ను పార్టీలో చేరిన నాయకులు పూలమాల వేసి సత్కరించారు. కార్యక్రమంలో కటికల రామకోటేశ్వరరావు, పచ్చల రత్నరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధికి చిరునామా టీడీపీ

తాడికొండ ఏప్రిల్ 12: అభివృద్ధికి చిరునామాగా టీడీపీ ఉన్నదని మాజీ ఎంపీపీ, జిల్లా తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి షేక్ రిజ్వానా అన్నారు. సార్వత్రిక ఎన్నికలలో భాగంగా శుక్రవారం సాయంత్రం తాడికొండలోని స్వరాజ్‌నగర్, చింతచెట్టు సెంటర్‌లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ప్రతి ఇంటికి వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటు వేసి అఖండ మేజార్టీతో పార్టీని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు రాజధానులంటూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్ రెడ్డి తాడేపల్లి ప్యాలెస్‌కు పరిమితం చేయాలన్నారు. ఇసుక కొరత సృష్టించి కార్మికులకు పనులు లేకుండా చేశాడన్నారు. కార్యక్రమంలో టీడీపీ పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షుడు అబ్దుల్ ఘనీ, రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి లాల్ వజీర్, మైనార్టీ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

పారేపల్లి ఫౌండేషన్ దాతృత్వం

- దివ్యాంగురాలికి ఇల్లు కట్టి అందజేత

దుగ్గిరాల, ఏప్రిల్ 12: మండల గ్రామం రేవేంద్రపాడుకు చెందిన దివ్యాంగులైన ఇద్దరు పేద ఆడపిల్లలకు పారేపల్లి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పారేపల్లి మహేష్, గృహాన్ని కట్టించి శుక్రవారం గృహప్రవేశం కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి సమాన్ మారెమ్మ కుటుంబంలో ఇద్దరు దివ్యాంగులైన పిల్లల కుటుంబం ఆర్థిక పరిస్థితి తెలుసుకుని వారికి నిత్యావసరాలను మహేష్ అందిస్తూ వచ్చారు. కార్యక్రమంలో పారేపల్లి రామకృష్ణ దంపతులతోపాటు వీ. శ్రీనివాస్, ఇనుమూరి అనిల్‌చక్రవర్తి, గాజుల శ్రీనివాస్, దామర్ల మోహన్, కోవెలకారు శివరాంబాబాజీ, షేక్ సంధాని, వాకా బాబూ రావు, చిట్టిబొమ్మ రామకృష్ణ, ఏసుబాబు, కాగితాల స్వాతి తదితరులు పాల్గొన్నారు.

మద్యం విక్రయదారుడు పట్టివేత

పెదనందిపాడు, ఏప్రిల్, 12 : గుంటూరు - పర్చూరు రహదారిలో ఉన్న అంతర్‌జిల్లాల సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిని శుక్రవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల తెలిపిన వివరాల మేరకు బాపట్ల జిల్లా ఇనగల్లు గ్రామానికి చెందిన అన్నలదాసు పేతురు టీవీఎస్ ద్విచక్ర వాహనంపై 10 క్వాటర్ బాటిళ్ళు తీసుకెళ్తుండగా తనిఖీల్లో పట్టుబడ్డాడు. అతని వద్ద నుండి మద్యం, వాహనాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ నార్నె శ్రీనివాసరావు తెలిపారు.

మంగళగిరి అభివృద్ధి బాధ్యత నాదే..

- 25ఏళ్లుగా జరిగిన నష్టాన్ని భర్తీ చేస్తా !
- రచ్చబండ సభల్లో ప్రజలకు నారా లోకేశ్ హామీ



రత్నాలచెరువులో జరిగిన రచ్చబండలో ప్రసంగిస్తున్న నారా లోకేశ్

మంగళగిరి, ఏప్రిల్ 12: 'నియోజకవర్గంలో గత 25 ఏళ్లుగా ప్రజాప్రతినిధులుగా కొనసాగినవారంతా వారిస్వార్థమే చూసుకున్నారు తప్ప మంగళగిరి అభివృద్ధి, ఇక్కడి ప్రజల బాగోగులను గురించి ఏమాత్రం పట్టించుకోలేదు.. ఈ 25 ఏళ్లుగా మంగళగిరికి, మంగళగిరి ప్రజానీకానికి జరిగిన అన్యాయాన్ని సరిదిద్దే బాధ్యతను నేను స్వీకరిస్తాను' అని టీడీపీ అభ్యర్థి నారా లోకేశ్ అభయమిచ్చారు. శుక్రవారం సాయంత్రం నారా లోకేశ్ మంగళగిరి రత్నాలచెరువు, వడ్డేశ్వరం రాధా రంగానగర్, తాడేపల్లి క్రిస్టియన్‌పేట ప్రాంతాలలో రచ్చబండ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సావధానంగా ఆలకించారు. అనంతరం లోకేశ్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం కారణంగా గత 25 ఏళ్లలో మంగళగిరికి ఎంతో నష్టం జరిగిందన్నారు. ఈనష్టాన్ని పూడ్చి మంగళగిరిని అభివృద్ధి పథం వైపు పరుగులు తీయిస్తానని అన్నారు. తాను ఎమ్మెల్యేగా బాధ్యతలను స్వీకరించాక రత్నాలచెరువులో అపరిష్కృతంగా వున్న నివేశన పట్టాల సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మంగళగిరి ప్రజల ఆశీస్సులు, అండదండలు తనకు కావాలని, తాను ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక నియోజకవర్గాన్ని పేదరికంలేని మంగళగిరిగా తీర్చిదిద్దుతానని, ఇందుకోసం అహర్నిశలు శ్రమించాలని తాను సంకల్పదీక్ష తీసుకుంటున్నట్టు తెలిపారు.

లోకేశ్‌కు రత్నాలచెరువు వాసుల వినతులు ..

రత్నాలచెరువుల కాలనీ వాసులు లోకేశ్‌కు పలు సమస్యలను విన్నవించారు. ముఖ్యంగా 7000 మంది జనాభాను కలిగివున్న రత్నాలచెరువు ప్రాంతంలో కల్యాణమండపాన్ని నిర్మించాలని, తమ కాలనీకి బస్సు సౌకర్యాన్ని కల్పించాలని, పేదలందరికీ సొంత ఇళ్లను నిర్మించి ఇవ్వాలని, చేనేతలకు అధునాతనమైన ఉపకరణాలు, మార్కెట్ లింకేజి సౌకర్యాలను కల్పించాలని, స్వర్ణకార వృత్తిదారులకు సబ్సిడీలపై రుణాలను ఇప్పించాలని, ఎస్టీ ఏరియాల్లో రోడ్లు నిర్మించాలని, మునిసిపల్ పాఠశాలకు అనుబంధంగా ప్లేగ్రౌండ్‌ను ఏర్పాటుచేయించాలని, ముస్లింలకు షాదీఖానాను నిర్మింపజేయాలని, కొర్రీలలు లేకుండా దుల్హాన్ పథకాన్ని అమలుచేయాలని, రూరల్ ప్రాంతాన్ని పంచాయతీగా మార్పుచేసి భారీ పన్నుల నుంచి ఉపశమనం కల్పించాలని కోరారు. ఈ సమస్యలపై లోకేశ్ స్పందిస్తూ టోల్‌ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేసి మంగళగిరి ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తానని లోకేశ్ ఈ సందర్భంగా వారికి హామీనిచ్చారు.

వడ్డేశ్వరం రాధారంగానగర్‌లో జరిగిన రచ్చబండ సందర్భంగా అక్కడి స్థానికులు తమ కాలనీ నుంచి డీజీపీ కార్యాలయం వైపుకు వెళ్లేందుకు వీలుగా హైవేపై ఫుట్‌ఓవర్ బ్రిడ్జిని ఏర్పాటు చేయించాలని, జంగమదేవర్లకు ఎంబీసీ రిజర్వేషన్లను కల్పించడంతోపాటు శివాలయాలల్లో వారికి అర్చకత్వం పోస్టులను ఇప్పించాలని, ఉచితంగా కేన్సర్ పరీక్షలను జరిపించాలని, శ్మశానానికి స్థలం కేటాయించాలని, మసీదు సెకండ్ ఫ్లోర్ నిర్మాణానికి సహకరించాలని లోకేశ్‌కు విజ్ఞప్తి చేశారు.

క్రిష్టియన్‌పేట రచ్చబండలో లోకేశ్ ..

తాడేపల్లి క్రిస్టియన్‌పేట రచ్చబండ సభలో లోకేశ్ మాట్లాడుతూ సీఎం జగన్ ఇంటిపక్కనే వున్న వంతెననే నిర్మించలేక పోయారు, నియోజక వర్గాన్ని ఏం అభివృద్ధి చేస్తారని ప్రశ్నించారు. మంగళగిరికి ఈ ఎన్నికలు చాలా కీలకమన్నారు. కార్పొరేషన్‌ను ప్రజలపై బలవంతంగా రుద్దారని, దీంతో పన్నుల భారం పెరిగిందే కానీ మౌలిక సదుపాయాలను మాత్రం కల్పించలేదు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే నియోజక వర్గమంతటా భూగర్భ డ్రైయినేజీ నిర్మాణం, కుళాయిల ద్వారా సురక్షిత తాగునీరు అందిస్తామన్నారు.

ఈ సందర్భంగా క్రిస్టియన్ పేట వాసులు తమ సమస్యలను లోకేశ్ దృష్టికి తీసుకువచ్చారు. అన్ని సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమాలలో టీడీపీ నేతలు నందం అబద్దయ్య, తమ్మిశెట్టి జానకీదేవి, దామర్ల రాజు, కారంపూడి అంకమ్మరావు, తోట పార్థసారథి, గోవాడ దుర్గారావు, వల్లభనేని వెంకట్రావు, అమరా సుబ్బారావు, షేక్ కాలేషా తదితరులు పాల్గొన్నారు.



వడ్డేశ్వరం రాధారంగా నగర్‌లో మాట్లాడుతున్న నారా లోకేశ్



క్రిస్టియన్ పేటలో స్థానికులతో మాట్లాడుతున్న లోకేశ్

నేడు ఏడు గ్రామాల్లో విద్యుత్ నిలిపివేత

పెదనందిపాడు, ఏప్రిల్, 12 : మండల పరిధిలోని ఏడు గ్రామాల్లో శనివారం విద్యుత్ నిలిపివేయనున్నట్లు ఏఈ వీరాంజనేయులు తెలిపారు. సబ్‌స్టేషన్, విద్యుత్ లైన్లు మరమ్మత్తుల నిమిత్తం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2వరకు పెదనందిపాడు, నాగులపాడు, అన్నపర్రు, కొప్పర్రు, రాజుపాలెం, పాలపర్రు, అన్నవరం గ్రామాల్లో విద్యుత్ నిలిపివేయన్నుట్లు ఆయన తెలిపారు.

రాజధాని రైతుల ఎన్నికల ప్రచారం

తాడికొండ, ఏప్రిల్ 12: తాడికొండ మండలం దామరపల్లి గ్రామంలో రాజ.దాని రైతులు, మహిళలు ఎన్నికల ప్రచారాన్ని శుక్రవారం రాత్రి నిర్వహిం చారు. ఇంటింటికి వెళ్లి రాజధానికి వైసీపీ ప్రభుత్వం చేసిన అన్యాయంపై వివరించారు. ప్రశ్నించిన రైతులు, మహిళలపై అక్రమంగా బనాయించిన కేసుల వలన ఎలాంటి ఇబ్బందులు పడ్డారో ఇంటింటికి వెళ్లి వివరించారు. రాష్ట్రాభివృద్ధి చేసే నాయకుడికి ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ తాటి తులసీరామ్, సీనియర్ నాయకులు గడ్డిపాటి సాంబశివరావు, గ్రామపార్టీ అధ్యక్షుడు గొంది లక్ష్మీనారాయణ, నల్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



ఐఎస్‌వో ప్రతినిధి నుండి ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న వీసీ సారథివర్మ

కేఎల్‌యూకి ఐఎస్‌వో గుర్తింపు

తాడేపల్లి, ఏప్రిల్ 12: సుస్థిరత, సమర్థవంతమైన వనరుల నిర్వహణపై నిబద్ధత కలిగి వున్నందుకుగాను కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీకి ఐఎస్‌వో 14001: 2015, ఐఎస్‌వో 5001:2018 గుర్తింపు పొందిందని వర్సిటీ వైస్ చాన్సలర్ సారథివర్మ తెలిపారు. దీనిని తమ వర్సిటీకి ముఖ్య మైలురాయిగా అభివర్ణించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ నిర్వహణ, వ్యవస్థల కోసం మరియు ఎనర్జీ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్ సర్టిఫికేషన్ల విషయంలో గుర్తింపు సాధించడం గర్వకారణమన్నారు. కేఎల్ డీమ్డ్ యూనివర్సిటి సిస్టమాటిక్ ఎనర్జీ మేనేజ్‌మెంట్ పద్ధతులను పాటిస్తుందన్నారు. యూనివర్సిటి ప్రాంగణంలో జరిగిన సర్టిఫికేషన్ వేడుకలో ఐఎస్‌వో ప్రతినిధి నుండి వర్మ ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నారు.



పేరేచర్లలో అధికారులు తొలగించిన కేబుల్, విద్యుత్ వైర్లు

విద్యుత్, కేబుల్ వైర్లు తొలగింపు

- నిలిచిన విద్యుత్, కేబుల్ టివి ప్రసారాలు
- ప్రజలకు తప్పని ఉక్కపోత
- సీఎం జగన్ పర్యటనలో అధికారుల అత్యుత్సాహం ..

మేడికొండూరు: ఏప్రిల్ 12: మేడికొండూరు మండలంలో శుక్రవారం జరిగిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బస్సు యాత్ర సందర్భంగా విద్యుత్ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించారు. సత్తెనపల్లి-గుంటూరు మధ్యన కొర్రపాడు, మేడికొండూరు, పేరేచర్ల, నల్లపాడు ప్రాంతాలలో రోడ్డు దాటుతున్న విద్యుత్, కేబుల్ టివి వైర్లను తొలగించారు. దీంతో విద్యుత్ సరఫరాతో పాటు కేబుల్ టివి ప్రసారాలు నిలిచిపోయాయి. ఉదయం పది గంటల నుంచి సాయంత్రం 7గంటల వరకు అనేక ప్రాంతాలలో విద్యుత్ నిలిచిపోవడంతో వినియోగదారులు ఉక్కపోతతో అల్లాడిపోయారు. సిఎం జగన్ బస్సు యాత్రకు రోడ్డుపై 25అడుగులకు పైగా ఉన్న విద్యుత్ వైర్లు ఎందుకు తొలగిస్తున్నారంటూ వినియోగదారులు ప్రశ్నిస్తే అవన్ని తమకు తెలియదని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తాము వైర్లను తొలగిస్తున్నామని స్థానిక అధికారులు చెబుతున్నారు. ఉదయం తొమ్మిది గంటలకే కేబుల్ వైర్లు తొలగించే పనులు ప్రారంభించిన విద్యుత్ సిబ్బంది ఆతరువాత విద్యుత్ వైర్లను కూడా కొన్ని చోట్ల తొలగించి రోడ్డు పక్కన పడేశారు. దీంతో ఆయా ప్రాంతాకు విద్యుత్ సరఫరాను నిలిపి వేయాల్సి వచ్చింది. కేబుల్ టివి, ఇంటర్‌నెట్ సేవలు కూడా నిలిచిపోవడంతో వినియోగదారుల నుంచి కేబుల్ ఆపరేటర్లు తీవ్ర నిరసన ఎదుర్కొన్నారు. సీఎం రాక సందర్భంగా విద్యుత్ అధికారులు వైర్లను తొలగించారని చెబుతున్నా వినియోగదారులు తొలుత ఆలకించలేదు, విద్యుత్ సరఫరా కూడా నిలిచిపోడంతో ఇదేమిటి ఆయన బస్సు యాత్ర చేస్తుంటే వైర్లు ఎందుకు కట్ చేస్తారని ప్రజలు విస్మయం వ్యక్తం చేశారు. రాత్రి ఏడు గంటల సమయంలో విద్యుత్ సరఫరాను పునరుద్దరించారు. కేబుల్ టీవీ ప్రసారాలను పునరుద్దరించేందుకు ఆపరేటర్‌లు అనేక అగచాట్లు ఎదుర్కొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మంగళగిరి సిటీ, ఏప్రిల్ 12: మంగళగిరి మండలం ఎర్రబాలెం గ్రామంలోని విద్యుత్ ఉపకేంద్రంలో మరమ్మతుల నిమిత్తం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని డీఈఈ అక్కల సత్యనారాయణ తెలిపారు. ఉపకేంద్రం పరిధిలోని కృష్ణాయపాలెం, నవులూరు, నీరుకొండ శిబిరం, బాపూజీ నగర్, ఎర్రబాలెం, పారిశ్రామికవాడ ప్రాంతాల్లో ఉదయం 7 నుంచి 9 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరా యం ఏర్పడుతుందని, వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

అభివృద్ధి వికేంద్రీకరణ కావాలి

తాడికొండ, ఏప్రిల్ 12: రాష్ట్రాభివృద్ధి జరగాలంటే పాలనా వికేంద్రీకరణ కాదని, అభివృద్ధి వికేంద్రీకరణ చేయాలని రాజధాని రైతులు, మహిళలు అన్నారు. శుక్రవారం సాయంత్రం తాడికొండ మండలం లాం, గరికపాడు గ్రామాల్లో రాజధాని రైతులు, మహిళలు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి రాజధాని రైతులకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. అభివృద్ధి చేసే వారికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మూడు ముక్కల ఆటతో పాలనా వికేంద్రీకరణ చేస్తున్నామని సీఎం జగన్‌రెడ్డి చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికల ముందు అధికారంలోకి రాగానే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తీసుకొస్తానని చెప్పిన సీఎం జగన్‌రెడ్డి హోదా విషయాన్ని గాలికొదిలేశారన్నారు. అమరావతి అభివృద్ధి అనేది రాష్ట్ర ప్రగతికి నాంది అని స్పష్టం చేశారు. కాని సీఎం జగన్ రెడ్డికి అభివృద్ధి అంటే నచ్చదని, ఆయనకు కూల్చటం, పడగొట్టటం తప్పితే అభివృద్ధి చేయటం వారికి చేతకాదన్నారు. ఇంత దౌర్భాగ్య పాలన దేశంలో ఎక్కడా లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గరికపాడు, లాం గ్రామాల్లో ఎన్నికల ప్రచారానికి రైతులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఇండియూ కూటమి అభ్యర్థులను గెలిపించండి

తాడేపల్లి టౌన్ / తాడేపల్లి, ఏప్రిల్ 12: తాడేపల్లి పట్టణంలోని సీతానగరంలో సీపీఐ నాయకులు శీలం శ్యామ్ అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఇండియూ కూటమి అభ్యర్థులైన ఎంపీ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్, మంగళగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జొన్నా శివశంకర్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ నేతలు తుడిమిల్ల వెంకటయ్య, మానికొండ డాంగే, మాణిక్యాలరావు, అనిల్, శ్రీను, నరసింహారావు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. ఇండియూ కూటమి మంగళగిరి నియోజకవర్గ సీపీఎం అభ్యర్థి జొన్నా శివశంకర్ శుక్రవారం ఉండవల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. స్థానిక అమరారెడ్డి కాలనీలో జరిగిన ప్రచారంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలే సీపీఎం ఎజెండా అని ఎలాగైనా అధికారం పొందడమే మిగిలిన పార్టీల ఎజెండా అని ఆయన వ్యాఖ్యానించారు. ఇండియూ కూటమి అభ్యర్థులైన ఎంపీ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్, మంగళగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జొన్నా శివశంకర్‌ను గెలిపించాలని నేతలు పిలుపునిచ్చారు. భూమాఫియా, ఇసుక దందాలు చేసేవారికి బుద్ధి చెప్పాలన్నారు. ఈ ప్రచారంలో సీపీఎం నేతలు ఎం రవి, వల్లభాపురం వెంకటేశ్వరరావు, ఈమని రామారావు, ఇమ్మానియేలు రాజు, కె ఈశ్వర్‌రెడ్డి, గాంధి, మస్తాన్‌రావు, పార్థసారధి, బక్కిరెడ్డి, సైకం వెంకటనారాయణ, శివయ్య, సాంబశివరావు, రమేష్, శ్రీనివాసరావు, రాములు, శాంతి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీలో దళితులకు విలువ లేదు

మంగళగిరి సిటీ, ఏప్రిల్ 12: వైసీపీలో దళితులకు ఏమాత్రం విలువ లేదని, ఆ పార్టీ నేతల్లో దళితులంటే చాలా చులకన భావం వుందని ఎస్సీ కమిషన్ మాజీ సభ్యుడు కట్టెపోగు బసవరావు అన్నారు. మంగళగిరి టీడీపీ కార్యాలయం డాక్టర్ ఎమ్మెస్సెస్ భవన్‌లో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లా డారు. బసవరావు మాట్లాడుతూ తొలి నుంచి వైసీపీ కోసం అంకితభావంతో పనిచేశానని, అక్కడ దళితులకు జరుగుతున్న అవమానాలు భరించలేకే టీడీపీలో చేరినట్టు తెలిపారు. తాను పార్టీకోసం ఎంతో కష్టపడితే వైసీపీ అధిష్టానం తన ఆత్మాభిమానం దెబ్బతినేలా వ్యవహరించిందన్నారు. జగన్ గెలవాలని ప్రభుత్వ ఉద్యోగాన్ని సైతం వదులుకుని రెండు వేల కిలోమీటర్ల పాదయాత్ర చేసినా కనీస గుర్తింపు ఇవ్వలేదన్నారు. మనిషికి గుండె ఎంత అవసరమో రాష్ట్రానికి రాజధాని అంతే అవసరమన్నారు. గత ప్రభుత్వంలో చంద్రబాబు అమరావతి రాజధానిని నిర్మిస్తే జగన్ దానిని నిర్వీర్యం చేయడా నికి కుట్రలు పన్నారని ఆరోపించారు. ఒక దళితుడిని చంపి డోర్ డెలివరీ చేసిన అనంతబాబును సస్పెండ్ చేయకుండా అతన్ని కాపాడుతున్నారన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా వుందన్నారు. మంగళగిరిలో లోకేశ్ గెలుపు కోసం పనిచేస్తానని బసవరావు స్పష్టం చేశారు.

బీసీలంతా ఏకతాటిపైకి రావాలి

- బీసీలకు పదవులు, గౌరవం ఇచ్చింది టీడీపీయే .. ● జయహో బీసీ సదస్సులో నేతలు

తుళ్లూరు, ఏప్రిల్ 12: కూటమి ప్రభుత్వం ఏర్పాటు కోసం బీసీలంతా ఏకతాటిపైకి వచ్చి కృషిచేయాలని టీడీపీ బీసీ నేతలు పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం మండల పరిధిలోని వెలగపూడి గ్రామంలో జయహో బీసీ సదస్సు నిర్వహించారు. బీసీల అభ్యున్నతికి కృషిచేసిన జ్యోతిరావు పూలే చిత్రపటానికి నేతలు పూలమాలలు వేసి నివాళి అర్పించి సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు ఆర్ధల సదాశివరావు మాట్లాడుతూ, బీసీలను ఉన్నత పదవులిచ్చి సముచి స్థానం కల్పించింది టీడీపీనేనని పేర్కొన్నారు. కూటమి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్, ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు గుమ్మా లక్ష్మీనారాయణ, నీలాల కృష్ణారావు, బీసీ నాయకులు తాటి శ్రీనివాసరావు, శ్రీనివాసరావు, బ్రహ్మం, నాగేశ్వరావు, రాము, రామారావు, వెంకయ్య, నరేంద్ర వివిధ గ్రామాల బీసీ నేతలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

తెనాలి, మారీసుపేట ఏప్రిల్ 12: తెనాలి పట్టణ, రూరల్ పరిసర ప్రాంతాలలో శనివారం విద్యుత్ లైన్ల మరమ్మతులు ఉన్నందు వలన విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.అశోక్‌బాబు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఉదయం 08.00 గంటల నుంచి మధ్యాహ్నం 2.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపేస్తామని తెలిపారు.

పేదలకు అన్నదానం

తెనాలి, మారీసుపేట ఏప్రిల్ 12: స్థానిక శివాజిచౌక్‌లో శ్రీకాళీమాత ఆలయం వద్ద శుక్రవారం పేదలకు ఆలయ కమిటీ అధ్యక్షుడు గుమ్మడి రమేష్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కాళిమాత కృపతో ప్రతి నెల రెండో శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించి పేదలకు అన్న ప్రసాద వితరణ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వై శ్రీనివాసరావు, మేకా సురేష్, కందెపి సీతారామయ్య, మెడికల్ సుబ్బారావు, డాకా అంకిరెడ్డి, వెంకటేశ్వర్లు, శివాజి, నాగేశ్వరావు, గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.



అత్యధిక మార్కులు సాధించిన మహిత కళాశాల విద్యార్థులు

ఇంటర్‌లో మహిత అకాడమీ విద్యార్థుల ప్రతిభ

తెనాలి అర్బన్, ఏప్రిల్ 12: ఇంటర్ పరీక్షలలో శ్రీమహిత అకాడమీ విద్యార్థులు విశేష ప్రతిభ చూపారు. తెనాలి-రేపల్లె కళాశాలల్లో విద్యార్థులు సాధించిన ప్రగతిని డైరెక్టర్లు రాజశేఖర్, స్వరూప శుక్రవారం తెలిపారు. జూనియర్ ఎంపీసీలో ఎం.వహిష 463 మార్కులు సాధించింది. 15 మంది విద్యార్థులు 450 మార్కులకు పైగా సాధించారు. జూనియర్ బైపీసీలో మాలిక్ సయోని 433 మార్కులు సాధించగా, 13 మంది 410కి పైగా మార్కులు సాధించారు. సీనియర్ ఎంపీసీలో 30 మంది విద్యార్థులు 950కి పైగా మార్కులు సాధించారు. సీనియర్ బైపీసీలో డి.అభియుక్త 951 మార్కులు సాధించగా, 8మంది విద్యార్థులు 900లకు పైగా మార్కులు సాధించారు. విద్యార్థులను మెమొంటోలతో సత్కరించారు.



కొల్లిపర హైస్కూల్‌లో తనిఖీ చేస్తున్న రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు పద్మావతి

విద్యార్థులు పాఠశాలలకు హాజరయ్యేలా చూడాలి

● రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు పద్మావతి

కొల్లిపర, ఏప్రిల్ 12: విద్యార్థుల పాఠశాలలకు హాజరు అయ్యేవిధంగా చూడాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పిడపర్తిపాలెం, కొల్లిపర గ్రామాల్లో ప్రాథమిక పాఠశాలలను, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను, అంగన్‌వాడీ కేంద్రాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ప్రాథమిక పాఠశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో రికార్డులను పరిశీలించి గర్భిణులకు, బాలింతలకు, చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం సక్రమంగా అందుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ పాఠశాలలకు తరచుగా హాజరుకాని విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. చిన్నారులకు, గర్భిణులకు, కిశోరి బాలికలకు పోషకాహారం అందించాలన్న సంకల్పంతో ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఐసీడీఎస్ అధికారులు, సూపర్‌వైజర్‌లు అంగన్‌వాడీ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. తనిఖీలో ఎంఈవోలు సాల్మన్‌రాజు, ఝాన్సీలత, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నాగమణి, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

మే 11న జాతీయ లోక్ అదాలత్

తెనాలి క్రైం, ఏప్రిల్ 12: మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణంలో మే 11న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు 6వ అదనపు జిల్లా న్యాయమూర్తి, మండల న్యాయసేవాధికార సంస్థ ఇన్‌చార్జి ఛైర్మన్ కె.పి.బాలాజీ శుక్రవారం తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో అన్నిరకాల సివిల్, భరణం కేసులు, మోటారు వాహన ప్రమాద కేసులు, బ్యాంకు దావాలు, రాజీ చేసుకోదగిన క్రిమినల్ కేసులు, భూ సంబంధిత పిటీషన్లు పరిష్కరించడం జరుగుతుందన్నారు. కక్షిదారులు అనవసరంగా బేషజాలలకు వెళ్ళకుండా సమయాన్ని, ధనాన్ని ఆదా చేసుకోవడానికి ఈ లోక్ అదాలత్ ఎంతగానో తోడ్పడుతుందని, కక్షిదారులు సహృద్భావంతో కూర్చుని మాట్లాడుకుని కేసులు పరిష్కరించుకోవచ్చునని దీని ద్వారా ఇరువురు విజేతలుగా నిలిచినట్లేనని ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని న్యాయాధికారి కోరారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బేతాళ ప్రభాకర్

తెనాలి క్రైం, ఏప్రిల్ 12: పట్టణ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బేతాళ ప్రభాకర్ ఎన్నికయ్యారు. శుక్రవారం కోర్టు ప్రాంగణంలో జరిగిన ఎన్నికల్లో 13ఓట్ల ఆధిక్యంతో ప్రభాకర్ అధ్యక్ష పదవి దక్కించుకున్నాడు. ఉపాధ్యక్షుడిగా అన్నం వీన్నారావు, కార్యదర్శిగా హరిదాసు గౌరీశంకర్, జాయింట్ సెక్రటరీగా అప్పాల కిషోర్‌లు ఎన్నికయ్యారు. మిగిలిన అసోసియేషన్ సభ్యుల పదవికి ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. తెనాలి బార్ అసోసియేషన్‌లో మొత్తం 403మంది సభ్యులుండగా 338మంది న్యాయవాదులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల అధికారులుగా సీహెచ్ మైఖేల్, ఎం.బాబావలిలు వ్యవహరించారు. విజేతలను సహచర న్యాయవాదులు అభినందనలు తెలిపారు.

ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిన వైసీపీ: ధూళిపాళ్ళ

పొన్నూరు టౌన్, ఏప్రిల్ 12: అవినీతి అరాచకాలతో వైసీపీ పాలకులు ప్రజా విశ్వాసాన్ని కోల్పోయారని మాజీ ఎమ్మెల్యే, సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అన్నారు. పట్టణంలోని 13, 15 వార్డులో శుక్రవారం నరేంద్ర కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారంటీ కరపత్రాలను పంచిపెట్టారు. వార్డులో పర్యటించిన నరేంద్ర కుమార్‌కు స్థానికులు సమస్యలు తెలియజేశారు. ఈ సందర్భంగా నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ప్రజలు నమ్మి అపరితమైన అధికారిని వైసీపీకి కట్టబెట్టారన్నారు. కానీ ప్రజలకు మంచి చేయాల్సిన పాలకులు ఐదేళ్ల కాలంలో అవినీతిలో మునిగితేలారని ఆరోపించారు. పురపాలక సంఘంలో ఏ వార్డుకు వెళ్లిన మహిళలు, ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ పాలకుల హామీలు కేవలం మాటలకే పరిమితమయ్యాయని ఆరోపించారు. ప్రజా సమస్యలను గాలికి వదిలి పాలకులు, పురపాలక సంఘం అధికారులు అసత్య ప్రచారాలతోనే కాలం గడిపారని ఆరోపించారు. రానున్న రోజులో కూటమి ప్రభుత్వానికి ప్రజలు మద్దతు ఇవాలని కోరారు. కూటమి ప్రభుత్వంలో ప్రజా సంక్షేమానికే అత్యధిక ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కలిపించటంతోపాటు, 3 గ్యాస్ సిలెండర్లు ఉచితంగా అందించనున్నట్లు చెప్పారు. యువతకు 20 లక్షల ఉద్యోగాలను కలిపించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన వైసీపీ కుటుంబాలు

పట్టణంలోని 13వ వార్డుకు చెందిన పలు వైసీపీ కుటుంబాలు శుక్రవారం ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. బెజ్జం కోటేశ్వరరావు, పల్లె ముత్యం, పల్లె మరియమ్మ, సోమబత్తిన మాణిక్యరావు, సోమబత్తిన భానమ్మ కుటుంబాలు నరేంద్ర కుమార్ సమక్షంలో టీడీపీలో చేరి నరేంద్ర కుమార్ విజయానికి పాటుపడతామన్నారు. అలాగే నిడుబ్రోలుకు చెందిన కొసరాజు సత్యనారాయణ అనారోగ్యంతో బాధపడుతుండగా నరేంద్రకుమార్ సత్యనారాయణను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రాల పేరుతో వైసీపీ దోపిడీ

పొన్నూరు టౌన్, ఏప్రిల్ 12: ఆర్‌బీకేల పేరుతో గ్రామాలో రైతులను



మహిళా కూలీలతో మాట్లాడుతున్న నరేంద్ర కుమార్

వైసీపీ నాయకులు దోచుకున్నారని మాజీ ఎమ్మెల్యే, సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ధ్వజమెత్తారు. శుక్రవారం మండల పరిధిలోని నండూరు గ్రామంలో టీడీపీ, జనసేన శ్రేణుల ఆత్మీయ సమావేశం జరిగింది. సమావేశానికి విచ్చేసిన నరేంద్ర కుమార్‌కు గ్రామస్తులు సమస్యలను తెలియజేశారు. అనంతరం నరేంద్ర కుమార్ మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యం అపరాలు, మొక్కజొన్నలు, అమ్ముకోవాలంటే ఆర్‌బీకేల అనుమతి కావాలన్నారు. నిబంధనలు పాటించలేని రైతులు స్థానిక వైసీపీ నాయకులు చెప్పిన ధరకు పంటను తెగనమ్ముకొని నష్టపోయారన్నారు. అదే పంటను వైసీపీ నాయకులు ప్రభుత్వానికి అమ్మి సొమ్ము చేసుకున్నారని ఆరోపించారు. ప్రభుత్వం సరఫరా చేసిన ఎరువులను బ్లాక్ మార్కెట్‌లో అమ్మిన ఘనులు వైసీపీ నేతలు అన్నారు. రాష్ట్రంలో మంత్రులు ఉన్నప్పటికీ వారికి ప్రజా సమస్యలు పట్టవన్నారు. కేవలం మంత్రి పదవులు మాత్రమే ఇచ్చి అధికారాలు అన్నీ జగన్ దగ్గరే ఉంచుకున్నారన్నారు. కేవలం మంత్రులు ప్రతిపక్షంలో ఉన్న తమ కులం నాయకులను దుర్భాషలాడటానికే పనిచేసారని ఎద్దేవాచేశారు. పవన్ కళ్యాణ్ ఆశయం గొప్పదని ఆయనపై మాట్లాడితే చూస్తు ఊరుకోబోమని హెచ్చరించారు. కులం గురించి మాట్లాడుతున్న నాయకులు పవన్ కళ్యాణ్‌ను తిట్టినప్పుడు ఎక్కడి పోయారని ప్రశ్నించారు. ఈ సమావేశంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఉమ్మడి పార్టీల అభ్యర్థులను గెలిపించండి

జనసేన పీఏసీ ఛైర్మన్, ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్



ఎన్నికల ప్రచారంలో వార్డు ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తున్న మనోహర్

తెనాలి రూరల్, ఏప్రిల్ 12: రానున్న ఎన్నికల్లో ఉమ్మడి పార్టీల అభ్యర్థులను గెలిపించాలని జనసేన పీఏసీ ఛైర్మన్, తెనాలి ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్ అన్నారు. తెలుగు జనచైతన్య పాదయాత్రలో భాగంగా మనోహర్ శుక్రవారం పట్టణంలోని 14, 16వ వార్డులో పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ వార్డు ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగ క్షేమాలను విచారించారు. పలువురు వార్డులో నెలకొని ఉన్న సమస్యలను మనోహర్ దృష్టికి తీసుకువచ్చారు. తాము అధికారం చేపట్టిన తరువాత వార్డు ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరిస్తానని మనోహర్ హామీ ఇచ్చారు. ఉమ్మడి పార్టీల ఎమెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న తనకు గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేయాలని, ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న పెమ్మసాని చంద్రశేఖర్‌ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తాము అధికారం చేపట్టిన తరువాత ప్రజకు అందించే సంక్షేమ పథకాలతో పాటు తెనాలి ప్రాంతంలో చేపట్టనున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి పార్టీల శ్రేణులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

సుల్తానాబాద్‌లో నాదెండ్ల మనోహరం ఎన్నికల ప్రచారం

పట్టణంలోని సుల్తానాబాద్‌లో నాదెండ్ల మనోహర్ సతీమణి నాదెండ్ల మనోహరం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ఉమ్మడి పార్టీల అభ్యర్థులైన నాదెండ్ల మనోహర్, పెమ్మసాని చంద్రశేఖర్‌లను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న మనోహర్‌ను గాజు గుర్తుపై, ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న పెమ్మసాని చంద్రశేఖర్‌ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. తెనాలి ప్రాంత అభివృద్ధికి ఇరువురు కట్టుబడి ఉన్నారని ప్రజలందరూ ఆదరించాలని కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఉమ్మడి పార్టీల శ్రేణులు పాల్గొన్నారు.

వ్యాపారులందరికీ అండగా ఉంటా...

తెనాలి రూరల్, ఏప్రిల్ 12: వ్యాపారులందరికీ అండగా నిలుస్తూ తెనాలి ప్రాంత అభివృద్ధికి పాటుబడతానని జనసేన పీఏసీ ఛైర్మన్, టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి పార్టీల తెనాలి ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని షరాఫ్‌బజారులో ది తెనాలి క్లాత్ మర్చంట్స్ (రిటైల్) అసోసియేషన్ ఆధ్వర్యంలో వ్యాపారులతో నాదెండ్లమనోహర్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వ్యాపారుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న మనోహర్ మాట్లాడుతూ గత ఐదేళ్లగా వ్యాపారులు అనేక విధాలుగా పెరిగిన ధరలు, ట్యాక్సులతో వ్యాపారంలో లాభాలను గడించలేకపోయారన్నారు. తెనాలి ప్రాంతమంటేనే ప్రశాంత వాతావరణానికి నిలయమన్నారు. అటువంటి మన ప్రాంతంలో గత కొంత కాలంగా మూసిఉంచిన దుకాణాల్లో దొంగతనాలు, వ్యాపారులపై దాడులు వంటివి చవి చూడాల్సివచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తిరిగి తెనాలి ప్రాంతాన్ని ప్రశాంత వాతావరణంలో వ్యాపారులందరూ సంతోషంగా ధైర్యంగా వ్యాపారాలు చేసుకునేలా తాను బాధ్యత తీసుకుంటానన్నారు. వ్యాపారులకు ఉన్న ప్రతి సమస్యను నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చన్నారు. అసోసియేషన్ సభ్యులు తెనాలి ప్రాంతంలో మాల్స్ ఏర్పాటు చేస్తున్నారని దీంతో ఎప్పటి నుండో వ్యాపారాలు చేస్తున్న చిరువ్యాపారుల మనుగడ దెబ్బతినే అవకాశం ఉందన్నారు. ఉమ్మడి పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే తెనాలి ప్రాంతంలో మాల్స్‌కు అనుమతులు ఇవ్వవద్దని కోరుతూ మనోహర్‌కు వినతిపత్రం అందించారు. మనోహర్ సానుకూలంగా స్పందించి చిరువ్యాపారులకు నష్టం జరిగే విధానాన్ని తాము అంగీకరించమని భరోసా కల్పించారు. తొలుత మనోహర్‌ను, బీజేపీ నాయకుడు సంపత్‌రాయుడును అసోసియేషన్ సభ్యులు దుశాలువాలతో ఘనంగా సత్కరించారు. అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు తిరువీధుల సాంబశివరావు, కోట మాలకొండలరావు, ఉపాధ్యక్షుడు మడుపల్లి శ్రీనివాసరరావు, బాబులాల్‌జైన్, యక్కల రవికృష్ణ పలువురు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్, కేబుల్ వైర్లు తొలగింపు

● నిలిచిన విద్యుత్, కేబుల్ టివి ప్రసారాలు
● ప్రజలకు తప్పని ఉక్కపోత
● సీఎం జగన్ పర్యటనలో అధికారుల అత్యుత్సాహం ..

మేడికొండూరు: ఏప్రిల్ 12: మేడికొండూరు మండలంలో శుక్రవారం జరిగిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బస్సు యాత్ర సందర్భంగా విద్యుత్ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించారు. సత్తెనపల్లి-గుంటూరు మధ్యన కొర్రపాడు, మేడికొండూరు, పేరేచర్ల, నల్లపాడు ప్రాంతాలలో రోడ్డు దాటుతున్న విద్యుత్, కేబుల్ టివి వైర్లను తొలగించారు. దీంతో విద్యుత్ సరఫరాతో పాటు కేబుల్ టివి ప్రసారాలు నిలిచిపోయాయి. ఉదయం పది గంటల నుంచి సాయంత్రం 7గంటల వరకు అనేక ప్రాంతాలలో విద్యుత్ నిలిచిపోవడంతో వినియోగదారులు ఉక్కపోతతో అల్లాడిపోయారు. సిఎం జగన్ బస్సు యాత్రకు రోడ్డుపై 25అడుగులకు పైగా ఉన్న విద్యుత్ వైర్లు ఎందుకు తొలగిస్తున్నారంటూ వినియోగదారులు ప్రశ్నిస్తే అవన్ని తమకు తెలియదని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తాము వైర్లను తొలగిస్తున్నామని స్థానిక అధికారులు చెబుతున్నారు. ఉదయం తొమ్మిది గంటలకే కేబుల్ వైర్లు తొలగించే పనులు ప్రారంభించిన విద్యుత్ సిబ్బంది ఆతరువాత విద్యుత్ వైర్లను కూడా కొన్ని చోట్ల తొలగించి రోడ్డు పక్కన పడేశారు. దీంతో ఆయా ప్రాంతాకు విద్యుత్ సరఫరాను నిలిపి వేయాల్సి వచ్చింది. కేబుల్ టివి, ఇంటర్‌నెట్ సేవలు కూడా నిలిచిపోవడంతో వినియోగదారుల నుంచి కేబుల్ ఆపరేటర్లు తీవ్ర నిరసన ఎదుర్కొన్నారు. సీఎం రాక సందర్భంగా విద్యుత్ అధికారులు వైర్లను తొలగించారని చెబుతున్నా వినియోగదారులు తొలుత ఆలకించలేదు, విద్యుత్ సరఫరా కూడా నిలిచిపోడంతో ఇదేమిటి ఆయన బస్సు యాత్ర చేస్తుంటే వైర్లు ఎందుకు కట్ చేస్తారని ప్రజలు విస్మయం వ్యక్తం చేశారు. విద్యుత్ పునరుద్దరణకు విద్యుత్ సిబ్బంది ప్రయాసపడవలసి వచ్చింది. రాత్రి ఏడు గంటల సమయంలో విద్యుత్ సరఫరాను పునరుద్దరించారు. కేబుల్ టివి ప్రసారాలను పునరుద్దరించేందుకు ఆపరేటర్‌లు అనేక అగచాట్లు ఎదుర్కొన్నారు.

ఏడుగురు వలంటీర్ల రాజీనామా

పొన్నూరు టౌన్, ఏప్రిల్ 12: మండల పరిధిలోని వడ్డిముక్కల సచివాలయం పరిధిలో ఏడుగురు వలంటీర్లు శుక్రవారం వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేశారు. సచివాలయం పరిధిలో వడ్డిముక్కల, యడవలి గ్రామాలో 11 మంది వలంటీర్లు ఉండగా ఏడుగురు వలంటీర్లు వ్యక్తిగత కారణాలతో శుక్రవారం రాజీనామా చేశారు. ఎన్ ప్రసన్న, బెజ్జం మణి, ఉగ్గిరాల రేణుక, ఇప్పి రేణుక, షేక్ జహీర్, వడ్రాణం అంకమ్మ రావు, దాసరి రవీంద్రబాబు, ఎంపీడీవో రత్నజ్యోతికి తమ రాజీనామాలను అందచేశారు.

నేడు పట్టణ, మండలంలో విద్యుత్ కోత

పొన్నూరు టౌన్, ఏప్రిల్ 12: పొన్నూరు పట్టణ, మండలంలో విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మెయిటెనెన్స్ పనుల కారణంగా శనివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ కోత విధిస్తున్నట్లు ఏడీఈ ఎం శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు.



పీబీఎన్ కళాశాల రోడ్డులో వృథాగా పోతున్న నీరు

14వ వార్డులో తాగునీరు వృథా

పొన్నూరు టౌన్, ఏప్రిల్ 12: పట్టణంలో పలు వార్డులో ప్రజలు నీటి ఎద్దడితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంటే 14వ వార్డులో మాత్రం గత నెల రోజులుగా పైప్ లైన్ లీక్లై నీరు వృథాగా డ్రైయినేజ్‌లోకిపోతోంది. పట్టణంలోని 14వ వార్డు పీబీఎన్ కళాశాల రోడ్డులో నెల రోజులుగా పైప్ లైన్ లీక్లై పెద్ద ఎత్తున తాగు నీరు వృథాగా పోతోంది. స్థానికులు లీకేజ్ సమస్యను పురపాలక శాఖఅధికారులకు తెలియజేసినప్పటికీ అధికారులు ఆవైపు కన్నెతికూడా చూడటం లేదు. నెలరోజులుగా వృథాగా పోతున్న నీరు అధికారుల నిర్లక్ష్యవైఖరికి అద్దం పడుతోంది.



మాజీ కౌన్సిలర్ చిన వెంకటేశ్వర్లుకు నివాళి అర్పిస్తున్న నరేంద్ర కుమార్

మాజీ కౌన్సిలర్ నాగసూరి మృతి

పొన్నూరు టౌన్, ఏప్రిల్ 12: పొన్నూరు పట్టణ మాజీ కౌన్సిలర్ ఆర్యవైశ్య ప్రముఖుడు నాగసూరి చిన్న వెంకటేశ్వర్లు శుక్రవారం మృతిచెందారు. పొన్నూరు పట్టణానికి చెందిన చిన్నవెంకటేశ్వర్లు స్వతంత్ర అభ్యర్థిగా కౌన్సిలర్‌గా గెలుపొందారు. పొన్నూరు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా చిన వెంకటేశ్వర్లు పనిచేసారు. అయన కుమారుడు నాగసూరి ప్రతాప్ సహస్రలింగేశ్వర స్వామి, వీరాంజనేయ స్వామి ఆయల ఛైర్మన్‌గా పనిచేశారు. చిన వెంకటేశ్వర్లు మృతి వార్త తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్, జనసేన సమన్వయకర్త వడ్రాణం మార్కండేయ బాబు తదితరులు చిన వెంకటేశ్వర్లు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు.పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు ఆర్యవైశ్యులు చిన వెంటకటేశ్వర్లుకు నివాళులఅర్పించారు.

జగన్ బస్సు యాత్రతో వాహనదారులకు చుక్కలు

మేడికొండూరు: ఏప్రిల్ 12: ముఖ్యమంత్రి శుక్రవారం నిర్వహించిన బస్సు యాత్ర వాహనదారులకు పట్టపగలే చుక్కచూపింది. సత్తెనపల్లి- గుంటూరు రహదారిలో ఉదయం పది గంటల నుంచే మేడికొండూరు మండలంలో పోలీసులు ఎక్కడికక్కడే ట్రాఫిక్‌ను మళ్లించడంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జగన్ యాత్ర ప్రారంభానికి 4గంటల ముందు నుంచే వాహనాలను ప్రధాన రహదారిలోకి అనుమతించకపోడంతో గుంటూరు నుంచి సత్తెనపల్లి- హైదరాబాద్ వైపు వెళ్లే ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడ్డారు.

ఉరివేసుకుని యువతి ఆత్మహత్య

గుంటూరు ఏప్రిల్ 12 స్థానిక అరండల్ పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని అమరావతి రోడ్డులో గల వేళాంగిని నగర్ ఏడో లైనుకు చెందిన మిరియాల ఝాన్సీ రాణి (18) అనే యువతి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది అరండల్ పేట ఎస్సై నాగరాజు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పెదకాకాని మండలం నంబూరు గ్రామానికి చెందిన ఝాన్సీ రాణి గుంటూరులోని తన అమ్మమ్మ వద్ద ఉంటోంది. గడిచిన ఏడాది ఆమె పదో తరగతి చదివింది. కొన్ని సబ్జెక్టులు ఫెయిల్ కావడంతో వాటిని ఈ ఏడాది రాసింది. ఇలా ఉంటే కుటుంబ సభ్యులు ఆమెకు పెళ్లిని ఖరారు చేశారు. వచ్చే నెలలో వివాహం జరగాల్సి ఉంది. శుక్రవారం ఉదయం అమ్మమ్మ కూలి పనులకు వెళ్ళగా, ఝాన్సీ రాణి ఇంటిలోనే ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. వచ్చే నెలలో జరగాల్సిన పెళ్లి ఇష్టం లేకనే ఆమె ఆత్మహత్యకు పాల్పడి ఉంటుందని అనుమానిస్తున్నారు. అరండల్‌పేట పోలీసులు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.



మంగళగిరి రత్నాలచెరువులో జరిగిన రచ్చబండలో ప్రసంగిస్తున్న నారా లోకేశ్

మంగళగిరి అభివృద్ధి బాధ్యత నాదే..

● 25ఏళ్లుగా జరిగిన నష్టాన్ని భర్తీ చేస్తా !
● రచ్చబండ సభల్లో ప్రజలకు నారా లోకేశ్ హామీ

మంగళగిరి, ఏప్రిల్ 12: 'నియోజకవర్గంలో గత 25 ఏళ్లుగా ప్రజాప్రతినిధులుగా కొనసాగినవారంతా వారిస్వార్థమే చూసుకున్నారు తప్ప మంగళగిరి అభివృద్ధి, ఇక్కడి ప్రజల బాగోగులను గురించి ఏమాత్రం పట్టించుకోలేదు.. ఈ 25 ఏళ్లలో మంగళగిరి, మంగళగిరి ప్రజానీకానికి జరిగిన అన్యాయాన్ని సరిదిద్దే బాధ్యతను నేను స్వీకరిస్తున్నాను' అని టీడీపీ అభ్యర్థి నారా లోకేశ్ అభిప్రాయపడ్డారు. శుక్రవారం సాయంత్రం నారా లోకేశ్ మంగళగిరి రత్నాలచెరువు, వడ్డేశ్వరం రాధా రంగానగర్, తాడేపల్లి క్రిస్టియన్‌పేట ప్రాంతాలలో రచ్చబండ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంత ప్రజలు వెల్లడించిన సమస్యలను సావధానంగా ఆలకించారు. అనంతరం లోకేశ్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం కారణంగా గత 25 ఏళ్లలో మంగళగిరికి ఎంతో నష్టం జరిగిందన్నారు. ఈనష్టాన్ని పూడ్చి మంగళగిరిని అభివృద్ధి పథం వైపు పరుగులు తీయిస్తానని అన్నారు. తాను ఎమ్మెల్యేగా బాధ్యతలను స్వీకరించాక రత్నాలచెరువు ప్రాంతంలో అపరిష్కృతంగా వున్న నివేశన పట్టాల సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మంగళగిరి ప్రజల ఆశీస్సులు, అండదండలు తనకు కావాలని, తాను ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక నియోజకవర్గాన్ని పేదరికంలేని మంగళగిరిగా తీర్చిదిద్దుతానని, ఇందుకోసం అహర్నిశ శ్రమించడానికి తాను సంకల్పదీక్ష తీసుకుంటున్నట్టు తెలిపారు.



రత్నాలచెరువులో ఓ వృద్ధునికి లోకేశ్ ఓదార్పు

లోకేశ్‌కు రత్నాలచెరువు వాసుల వినతులు ...

రత్నాలచెరువుల కాలనీ వాసులు లోకేశ్‌కు పలు సమస్యలను విన్నవించారు. ముఖ్యంగా 7000 మంది జనాభాను కలిగివున్న రత్నాలచెరువు ప్రాంతంలో కల్యాణమండపాన్ని నిర్మించాలని, తమ కాలనీకి బస్సు సౌకర్యాన్ని కల్పించాలని, పేదలందరికీ సొంత ఇళ్లను నిర్మించి ఇవ్వాలని, చేనేతలకు ఆధునాతనమైన ఉపకరణాలు, మార్కెట్ లింకేజి సౌకర్యాలను కల్పించాలని, స్వర్ణకార వృత్తిదారులకు సబ్సిడీలపై రుణాలను ఇప్పించాలని, ఎస్టీ ఏరియాల్లో రోడ్లు నిర్మించాలని, మునిసిపల్ పాఠశాలకు అనుబంధంగా ప్లేగ్రౌండ్‌ను ఏర్పాటుచేయించాలని, ముస్లీంలకు షాదీఖానాను నిర్మింపజేయాలని, కొర్రీలు లేకుండా దుల్హాన్ పథకాన్ని అమలుచేయాలని, రూరల్ ప్రాంతాన్ని పంచాయతీగా మార్పు చేసి భారీ పన్నుల నుంచి ఉపశమనం కల్పించాలని కోరారు. ఈ సమస్యలపై లోకేశ్ స్పందిస్తూ టోల్‌ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేసి మంగళగిరి ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తానని లోకేశ్ ఈ సందర్భంగా వారికి హామీనిచ్చారు.

వడ్డేశ్వరం రాధారంగానగర్‌లో జరిగిన రచ్చబండ సందర్భంగా అక్కడి స్థానికులు తమ కాలనీ నుంచి డీజీపీ కార్యాలయం వైపుకు వెళ్లేందుకు వీలుగా హైవేపై ఫుట్‌ఓవర్ బ్రిడ్జిని ఏర్పాటు చేయించాలని, జంగమదేవర్లకు ఎంబీసీ రిజర్వేషన్లను కల్పించడంతోపాటు శివాలయాలల్లో వారికి అర్చకత్వం పోస్టులను ఇప్పించాలని, ఉచితంగా కేన్సర్ పరీక్షలను జరిపించాలని, శ్మశానానికి స్థలం కేటాయించాలని, మసీదు సెకండ్ ఫ్లోర్ నిర్మాణానికి సహకరించాలని లోకేశ్‌కు విజ్ఞప్తి చేశారు.

క్రిష్టియన్‌పేట రచ్చబండలో లోకేశ్ ..

తాడేపల్లి క్రిష్టియన్‌పేట రచ్చబండ సభలో లోకేశ్ మాట్లాడుతూ సీఎం జగన్ ఇంటిపక్కనే వున్న వంతెననే నిర్మించలేక పోయారు, నియోజక వర్గాన్ని ఏం అభివృద్ధి చేస్తారని ప్రశ్నించారు. మంగళగిరికి ఈ ఎన్నికలు చాలా కీలకమన్నారు. కార్పొరేషన్‌ను ప్రజలపై బలవంతంగా రుద్దారని, దీంతో పన్నుల భారం పెరిగిందే కానీ మౌలిక సదుపాయాలను మాత్రం కల్పించలేదు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే నియోజక వర్గమంతటా భూగర్భ డ్రెయినేజీ నిర్మాణం, కుళాయిల ద్వారా సురక్షిత తాగునీరు అందిస్తామన్నారు.

ఈ సందర్భంగా క్రిష్టియన్ పేట వాసులు తమ సమస్యలను లోకేశ్ దృష్టికి తీసుకువచ్చారు. అన్ని సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమాలలో టీడీపీ నేతలు నందం అబద్దయ్య, తమ్మిశెట్టి జానకీదేవి, దామర్ల రాజు, కారంపూడి అంకమ్మరావు, తోట పార్థసారథి, గోవాడ దుర్గారావు, వల్లభనేని వెంకట్రావు, అమరా సుబ్బారావు, షేక్ కాలేషా తదితరులు పాల్గొన్నారు.

బీసీ బాంధవుడు చంద్రబాబు

● పెమ్మసాని, గల్లా మాధవి

గుంటూరు, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్‌లో బీసీ బాంధవుడు చంద్రబాబు మాత్రమేనని, బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా పని చేసిన వ్యక్తి ఆయనేనని గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గల్లా మాధవి అన్నారు. పశ్చిమ నియోజకవర్గంలోని నల్లచెరువు ఒకటో లైన్ మెయిన్‌రోడ్డులో శుక్రవారం సాయంత్రం జయహో బీసీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పెమ్మసాని, గల్లా మాధవి, డేగల ప్రభాకర్, నిమ్మల శేషయ్య, తాళ్ల వెంకటేష్‌లు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్, గళ్ళా మాధవి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు ఇబ్బందులకు గురవుతుండటే వారికి అండగా నిలవటం కోసం మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఎన్డీఏ కూటమితో ప్రజల ముందుకు వచ్చారన్నారు. బీసీలకు ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చి రాజ్యాధికారం ఇచ్చిన వ్యక్తులు ఎన్టీఆర్, చంద్రబాబు అని కొనియాడారు. జగన్‌రెడ్డి పాలనలో బీసీలు నలిగిపోయారని మాచర్లలో చంద్రయ్య మొదలుకొని, రేపల్లెలో పసివాడు అమర్నాథ్ గౌడ్ వరకు జరిగిన దారుణాలు మరిచిపోలేదన్నారు. బీసీలకు ఓడిపోయే టిక్కెట్లు ఇచ్చి బీసీలను మోసం చేసిన వ్యక్తి జగన్ రెడ్డి అని విమర్శించారు. అధికారంలోకి వస్తే 50 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ నెలకు రూ.4వేల పెన్షన్ ఇస్తామని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారన్నారు. బీసీలపై జగన్ తప్పుడు కేసులు పెట్టారని, బీసీలకు రక్షణాత్మక ప్రత్యేక చట్టం చంద్రబాబు తెస్తారన్నారు.



జయహో బీసీ సభలో మాట్లాడుతున్న పెమ్మసాని, పక్కన గల్లా మాధవి

మళ్లీ జగన్ వస్తే రాష్ట్రం శ్రీలంకలా మారుతుంది

● తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ నసీర్

గుంటూరు, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని, మళ్లీ గెలిపిస్తే ఈసారి శ్రీలంక అవుతుందని గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మహమ్మద్ నసీర్ అన్నారు. గుంటూరు నాజ్ సెంటర్‌లోని శ్రీ ఆంజనేయ స్వామి దర్శించుకొని రానున్న 15 రోజులు నిత్యం ప్రజల్లో ప్రజల కోసం ఉండేందుకు ఆయన ప్రజా దీవెన యాత్రకు శ్రీకారం చుట్టారు. పార్లమెంట్ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ గుంటూరు నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్, జనసేన గుంటూరు నగర అధ్యక్షుడు నేరెళ్ల సురేష్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వనమా నరేంద్ర, దాసరి రాజా మాస్టర్‌తో కలిసి కార్యక్రమంలో తొలి అడుగులు వేశారు. ప్రజలు తమ సమస్యలను నేతలకు తెలియజేస్తూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపిస్తామని హామీ ఇస్తూ ఘనంగా హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. కార్యక్రమంలో నసీర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడతాయో వివరించారు. రాష్ట్రం అభివృద్ధి బాటలో నడవాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. జగన్ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకు పోయిందన్నారు. ఎమ్మెల్యే ముస్తఫా, వారి కుటుంబ సభ్యులు యువతకు మత్తుకు బానిసలు చేసి గంజాయి గుట్కాలు అలవాటు చేసి వారి భవిష్యత్తు నాశనం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పోతురాజు సమత, భారతి, పూర్ణ సింగ్, వజ్జ లక్ష్మీ, మహంకాళి నరసింహారావు, ఫిరోజ్, ఏడుకొండలు, జిలాని, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.



ప్రజా దీవెన యాత్ర ప్రారంభోత్సవంలో నసీర్, డేగల

ఓటమి భయంతోనే ప్రతిపక్ష నేతల ఫోన్లు ట్యాపింగ్

● మన్నవ మోహనకృష్ణ



మన్నవ మోహ నకృష్ణ

గుంటూరు, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ఏపీలో ప్రతిపక్ష నేతల ఫోన్లను వైసీపీ ప్రభుత్వం ట్యాపింగ్, హ్యాకింగ్‌కి చేస్తుందనే విషయం మరోసారి బహిర్గతమైందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరులోని తన కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఫోన్ ట్యాపింగ్, హ్యాకింగ్‌కు గురికాకుండా చూసుకోవాలని ప్రముఖ ఆపిల్ సంస్థ అలెర్ట్ నోటిఫికేషన్ పంపిందంటే రాష్ట్రంలో ఏవిధమైన పరిస్థితులు ఉన్నాయో అర్థం చేసుకోవచ్చునన్నారు. ఇదే విషయమే తాము ఇప్పటికే అనేకసార్లు ఫిర్యాదులు చేసిన ఫలితం మాత్రం శూన్యమని చెప్పారు. ఓటమి భయంతోనే ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ప్రతిపక్ష నేతల ఫోన్లను ట్యాపింగ్ చేయిస్తున్నారని, ముఖ్యమంత్రి మెప్పుకోసం ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు చవకబారుగా వ్యవహరించడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర డీజీపీ రాజేంద్రనాధ్‌రెడ్డి, ఇంటెలిజెన్స్ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు అధికార పార్టీ తొత్తులుగా వ్యవహరిస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. విచారణ జరిపించి దోషుల్ని శిక్షించాలని మన్నవ మోహనకృష్ణ రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కోరారు.

మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

గుంటూరు, ఏప్రిల్ 12: నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం అక్రమంగా విక్రయిస్తోన్న పులి ఏడుకొండలరెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. ప్రభుత్వ లైసెన్స్ లేకుండా మద్యం బాటిళ్లను విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు అదుపులోకి తీసుకొని 41 మద్యం బాటిళ్లను స్వాధీన పరుచుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

క్రీడా మైదానం ప్రారంభం

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 12: జేఎస్సార్ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో స్థానిక మహాత్మా గాంధీ ఇన్నర్ రింగ్ రోడ్డు లోని భాష్యం రామసేతు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన క్రికెట్ మైదానాన్ని స్టేట్ ఆఫ్ ఆడిటర్ విభాగపు డిప్యూటీ డైరెక్టర్ కేవీ సుబ్బారావు, రీజినల్ డైరెక్టర్ ఏలూరు బి.చిన్నపరెడ్డి కలిసి శుక్రవారం ప్రారంభించారు. చీఫ్ కోచ్ బి కృష్ణారావు, కోచ్‌లు నాగ రాజు, అజిత్, రామకృష్ణ పాల్గొన్నారు.

విజయమే లక్ష్యంగా పోరాడుదాం

● గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి పెమ్మసాని



క్లస్టర్ ఇన్‌చార్జిలతో మాట్లాడుతున్న పెమ్మసాని

గుంటూరు, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): విజయమే లక్ష్యంగా పోరాడుదామని, ఏ ఒక్క ఓటును కూడా చేజారనివ్వొద్దని గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గం క్లస్టర్ ఇన్‌చార్జిలతో పార్లమెంటరీ కార్యాలయంలో శుక్రవారం ఆయన సమావేశమయ్యారు. స్థానిక సమస్యలతో పాటు ఓటర్లకు ఎన్నికలపై అవగాహన కల్పించే విధివిధానాలపై ఆయన మాట్లాడారు. క్లస్టర్ పరిధిలో స్థానికులు, నాయకుల మధ్య సత్సంబంధాలు ఏర్పడేలా బాధ్యతగా వ్యవహరించాలని ఆయన ఇన్‌చార్జులకు సూచించారు. నియోజకవర్గ అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి మహమ్మద్ నసీర్ మాట్లాడుతూ క్లస్టర్, డివిజన్ ఇన్‌చార్జులు ఏకతాటిపై నడిచి కూటమి అభిప్రాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు ఏమేమి చేయగలమనే అంశాలపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. టీడీపీ నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిట్టాబత్తిన చిట్టిబాబు, రాష్ట్ర కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన కార్యకర్తల బాధ్యత మాది...

కష్టపడి పనిచేసిన జనసైనికుల బాధ్యత తనదేనని పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు. టీడీపీ గుంటూరు పార్లమెంటరీ కార్యాలయంలో తూర్పు నియోజకవర్గ జనసేన డివిజన్ అధ్యక్షుల సమావేశం శుక్రవారం మధ్యాహ్నం జరిగింది. ఈ కార్యక్రమంలో పెమ్మసాని మాట్లాడుతూ కార్యకర్తల్లో కష్టపడి పనిచేసిన వారెవరు? చేయని వారు ఎవరో తెలుసుకోవడం కష్టమేమీ కాదని, విజయానికి అనుకూలంగా పనిచేసిన వారి బాధ్యత తాను చూసుకుంటానని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. నసీర్ మాట్లాడుతూ కూటమి పార్టీలకు కలిపి నియోజకవర్గంలో ఉమ్మడి కార్యాలయం ఏర్పాటు చేస్తామని, ఎవరెవరు ఏఏ బాధ్యతలను నిర్వహించాలన్న విషయంపై సమన్వయం చేసుకుందామని తెలిపారు. నియోజకవర్గ జనసేన సమన్వయకర్త నేరెళ్ల సురేష్ కుమార్, తదితర డివిజన్ ప్రెసిడెంట్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

క్రైస్తవ సంఘాల ఆస్తుల పరిరక్షణ హామీకి ఐదేళ్లు

● దళిత సంఘ నాయకుల నిరసన

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 12: అధికారంలోకి రాగానే క్రైస్తవ ఆస్తుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతామని జగన్ ఇచ్చిన హామీకి ఐదేళ్లు పూర్తి అవుతుందని ఏఈఎల్‌సీ ఆస్తులు పరిరక్షణ కమిటీ సభ్యులు నల్లపు నీలాంబరం గుర్తు చేశారు. గుంటూరుకు వచ్చిన ముఖ్యమంత్రి జగన్‌కు ఇచ్చిన హామీని గుర్తుచేస్తూ శుక్రవారం స్థానిక మహిమ గార్డెన్స్‌లో నోటికి నల్లరిబ్బన్లు ధరించి నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్‌మోహనరెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మూడుసార్లు ఏఈఎల్‌సీ ఆస్తులు పరిరక్షణ కమిటీతో సమావేశం నిర్వహించారని, ముఖ్యమంత్రి అయిన తరువాత ఐదు సంవత్సరాల నుంచి ఒక్కసారి అపాయింటెమెంట్ ఇవ్వలేదన్నారు. క్రైస్తవ ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్నాయని చెప్పినా పట్టించుకోకుండా.. క్రైస్తవుల్ని మరోసారి మోసం చేయటానికి బయలుదేరాడని విమర్శించారు. ఇప్పటికైనా క్రైస్తవులు, సంఘ నాయకులు అందరు ఏకతాటిపైకి వచ్చి జగన్‌కు బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. నిరసనల్లో కే యేబల్, కరుణకుమారి, ప్రసాదు, కొరివి రజిని పాల్గొన్నారు.

ఈవీఎంల స్ట్రాంగ్ రూములను పరిశీలించిన కమిషనర్

గుంటూరు(కార్పొరేషన్), ఏప్రిల్ 12 : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా తూర్పు నియోజకవర్గ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏసీ కాలేజిలో ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్‌లను ఎన్నికల సంఘం నిర్దేశిత మార్గదర్శకాలకు అనుగుణంగా సిద్ధం చేయాలని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి (ఆర్‌ఓ) కీర్తి చేకూరి ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. ఏసీ కాలేజిలో శుక్రవారం స్ట్రాంగ్ రూమ్స్ ఏర్పాట్లను పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆర్‌ఓ కీర్తి చేకూరి మాట్లాడుతూ ఏసీ కాలేజిలో ఈవీఎంలు భద్రపరచడానికి స్ట్రాంగ్ రూమ్‌లను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కాలేజి మెయిన్ గేటు నుంచి స్ట్రాంగ్ రూమ్, పరిసరాలు, ప్రవేశ, బయటకు వచ్చే మార్గాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ పరిసరాలను పరిశీలించి, వర్షం వస్తే నీరు లోపలికి రాకుండా చర్యలు తీసుకోవాలని ఏఈకి, రూమ్‌లో ప్రతి ఈవీఎంకు తగిన మార్కింగ్ ఇవ్వాలని సర్వేయర్‌ని ఆదేశించారు. పర్యటనలో ఏఆర్‌ఓలు సునీల్, ప్రదీప్ కుమార్, ఎంహెచ్‌ఓ మధుసూధన్, ఈఈలు సుందర్రామిరెడ్డి, శ్రీనివాస్, పట్టణ ప్రణాళిక, ఇంజనీరింగ్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో శ్రీమేధ విద్యార్థుల ప్రతిభ

గుంటూరు(విద్య), ఏప్రిల్ 12: ఇంటర్ బోర్డు ప్రకటించిన ఫలితాల్లో శ్రీమేధ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని సంస్థ చైర్మన్ అన్నా నందకిషోర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జూనియర్ ఇంటర్ ఎంఈసీలో వీజే సాయిశ్రియ, ఏటీఎస్ వెంకట్ 490 మార్కులు, బి.హేమంత్ 488, ఆర్.హోమిత 487, ఎం.వంశీవచన్, ఎన్‌వీ కౌషిక్ 486, ఎం.గాయిత్రి 485 మార్కులు సాధించారని తెలిపారు. అదేవిధంగా ద్వితీయ సంవత్సరం ఎంఈసీలో ఆర్.రాహుల్ 977, డీఎన్‌ఎస్ ధనరాజ్ 969, ఎస్‌కే షహీనా 967, ఎస్.కిషోర్ 966, జీఆర్‌ఎస్‌ఎస్ వైష్ణవి 965 మార్కులు సాధించారని వెల్లడించారు. సీనియర్ ఇంటర్ సీఈసీలో జోలీజైన్ 971, జూనియర్ ఇంటర్ సీఈసీలో పి.సందీప్ 473 మార్కులు సాధించారని వివరించారు. విద్యార్థులను చైర్మన్ నందకిషోర్, డైరెక్టర్ శ్రీలక్ష్మీ అభినందించారు.

ఇంటర్ ఫలితాల్లో అభ్యుదయ విద్యార్థినులు...

గుంటూరు(విద్య),ఏప్రిల్ 12: ఇంటర్ ఫలితాల్లో స్థానిక అభ్యుదయ కళాశాల విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించారని ప్రిన్సిపల్ రోహిణిదేవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీనియర్ ఇంటర్, జూనియర్ ఇంటర్ ఎంపీసీ, బైపీసీల్లో 99శాతం, ఎంఈసీ, సీఈసీల్లో 95శాతం ఫలితాలు సాధించారని తెలిపారు. తమ విద్యార్థినులు సారిక 977(సీనియర్ ఇంటర్), బి.లూధియా (జూనియర్ ఇంటర్) 447 మార్కులు సాధించారని తెలిపారు.

రాష్ట్రానికి రాజధాని లేకపోవడం సిగ్గుచేటు

● సీపీఐ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శులు రామకృష్ణ, శ్రీనివాసరావు

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 12: అమరావతి అభివృద్ధి.. ఇండియా కూటమి విజయంతో ముడిపడిందని సీపీఐ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శులు కే.రామకృష్ణ, వి.శ్రీనివాసరావు అన్నారు. ఐదు ఏళ్ల నుంచి రాష్ట్రానికి రాజధాని లేకపోవడం సిగ్గుచేటన్నారు. ఇండియా కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ స్థానిక గుంటూరు, శ్రీ వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో శుక్రవారం బహిరంగ సభ నిర్వహించారు. సభకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, డీసీసీ అధ్యక్షుడు లింగంశెట్టి ఈశ్వరరావు అధ్యక్షత వహించారు. కే.రామకృష్ణ, వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ అమరావతి, పోలవరంలను పక్కన బెట్టి వలంటీర్ల గురించి రాజకీయం చేయడం బాధాకరమన్నారు. దేశంలో పొత్తు, బెదిరింపు రాజకీయాలను నడుస్తున్నాయన్నారు. పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్‌వలీ, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ కులం, మతం పేరుతో చేస్తున్న రాజకీయాలు దేశానికి అరిష్టమని మండిపడ్డారు. అనంతరం ఇండియా కూటమి ప్రచార కరపత్రాలను నాయకులు ఆవిష్కరించారు. సభలో ఇండియా కూటమి పార్లమెంట్ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్, అసెంబ్లీ అభ్యర్థులు జొన్నా శివశంకర్, కొరివి వినయ్‌కుమార్, జక్కా రవీంద్ర, చిలకా విజయకుమార్ ప్రసంగించారు. కార్యక్రమంలో సీపీఐ, సీపీఎం జిల్లా నాయకులు పాశం రామారావు, మారుతివరప్రసాదు, కోటా మాల్యాద్రి, ఈమని అప్పారావు, సత్యనారాయణ, వలీ, నాసర్‌జీ తదితరులు పాల్గొన్నారు.

ఉరివేసుకుని యువతి ఆత్మహత్య

గుంటూరు ఏప్రిల్ 12 స్థానిక అరండల్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని అమరావతి రోడ్డులో గల వేళాంగీని నగర్ ఏడవ లైనుకు చెందిన మిరియాల ఝాన్సీ రాణి (18) అనే యువతి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది అరండల్ పేట ఎస్సై నాగరాజు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పెదకాకాని మండలం నంబూరు గ్రామానికి చెందిన ఝాన్సీ రాణి గుంటూరులోని తన అమ్మమ్మ వద్ద ఉంటోంది. గడిచిన ఏడాది ఆమె పదవ తరగతి చదివింది. కొన్ని సబ్జెక్టులు ఫెయిల్ కావడంతో వాటిని ఈ ఏడాది రాసింది. ఇలా ఉంటే కుటుంబ సభ్యులు ఆమెకు పెళ్లిని ఖరారు చేశారు. శుక్రవారం అమ్మమ్మ కూలి పనులకు వెళ్ళగా, ఝాన్సీ రాణి ఇంటిలోనే ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. వచ్చే నెలలో జరగాల్సిన పెళ్లి ఇష్టం లేకనే ఆమె ఆత్మహత్యకు పాల్పడి ఉంటుందని కుటుంబ సభ్యులను అనుమానిస్తున్నారు. అరండల్‌పేట పోలీసులు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

ఎన్నికలకు వినియోగించే ఈవీఎంల ర్యాండమైజేషన్

గుంటూరు సిటీ, ఏప్రిల్ 12: జిల్లాలో సార్వత్రిక ఎన్నికలకు వినియోగించే ఈవీఎం యూనిట్లను నియోజకవర్గాలకు కేటాయింపుకు శుక్రవారం కలెక్టరేట్‌లోని వీసీ హాలులో మొదటి ర్యాండమైజేషన్‌ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, రిటర్నింగ్ అధికారులైన సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తీ చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్, రాజకీయపార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు. జిల్లాలోని ఏడు నియోజకర్గాల్లోని పోలింగ్ కేంద్రాలకు పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి రిజర్వుతో సహా అవసరమైన బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వీవీప్యాట్ల సీరియల్ నెంబర్లను ఎన్నికల కమిషన్ ఈవీఎం మేనేజ్మెంట్ సిస్టం పోర్టల్‌లో ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించటం జరిగింది. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా, రిటర్నింగ్ అధికారులు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లక్ష్మీకుమారి, గంగరాజు, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ రాజ్యలక్ష్మీ, ఆర్డీవో శ్రీకర్, రాజకీయపార్టీల ప్రతినిధులు, ఈవీఎం నోడల్ అధికారి వేణుగోపాల్, ఐటీ నోడల్ అధికారి రఘు పాల్గొన్నారు.

చెరువులను నూరుశాతం నింపాలి : కలెక్టర్

గుంటూరు సిటీ, ఏప్రిల్ 12: జిల్లాలోని తాగునీటి చెరువులను నాగర్జున సాగర్ కుడి కాలువ, కృష్ణ వెస్ట్రన్ డెల్టా కాలువకు విడుదల చేసిన నీటి ద్వారా నూరుశాతం నింపుకునేలా ఇరిగేషన్, ఆర్‌డబ్లుఎస్, పంచాయితీ రాజ్, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులు సమన్వయంతో నిరంతర పర్యవేక్షించాలని కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ వీసీ సమావేశ మందిరం నుంచి కలెక్టర్ ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ సురేష్‌తో కలసి ఇరిగేషన్, ఆర్‌డబ్లుఎస్, మున్సిపల్ ఇంజనీర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తాగునీటి అవసరాల కోసం ఏప్రిల్ 17వ తేది వరకు మాత్రమే నీటిని విడుదల చేయటం జరుగుతుందని అన్నారు. వేసవి కాలంలో అనివార్య పరిస్థితులలో తాగునీటి ఎద్దడి ఉత్పన్నమయ్యే పరిస్థితులు ఉంటే వారం ముందుగానే గ్రామ, మండలస్థాయి అధికారులు సంబంధిత శాఖల అధికారులకు తెలియచేయాలన్నారు. మంచినీటి పథకాలకు అకస్మాత్తుగా వచ్చే రిపేర్లను తక్షణమే మరమ్మతులు చేసేలా అవసరమైన సిబ్బందిని, పరికరాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న ఏజీఎం హనుమంతరావు తదితరులు

ఇంటర్ ఫలితాల్లో నారాయణ ప్రభంజనం

గుంటూరు(విద్య), ఏప్రిల్ 12: ఇంటర్ ఫలితాల్లో నారాయణ విద్యాసంస్థల విద్యార్థులు విజయదుందుభి మోగించారని అకడమిక్ ఇన్‌చార్జ్ తార్నాక చంద్రశేఖర్, డీజీఎం శ్రీనివాసరెడ్డి, డీన్ వీరగంధం శ్రీనివాసరావు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో 470కి వరుసగా డి.యారేషమ్ 466 మార్కులు సాధించగా, జాహ్నవి, త్రిష బి.జ్ఞానవర్షిణి, ఎం.జానీబాషా, ఎం.దిలీప్ వినయ్, కె.షణ్ముకవర్ధిని, జి.హాసిని 465 మార్కులు మరో 16 మంది 464 మార్కులు సాధించారు. ఇంకా 115మంది విద్యార్థులు 460పైగా మార్కులు సాధించారని తెలిపారు. బైపీసీలో 440కి మార్కులకు జీవీయల్ శ్రీదుర్గ, డి.కుషల్‌సాయి, షేక్ సుబాసుఫియా, జి.కుసుమ, షేక్ అయేషాసిద్దికా తదితరులు 432 మార్కులు సాధించారని తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో యు.ప్రియతమ్ సాయి 990 మార్కులు, వి.కావ్య 987, పి.రుచిత, డి.వెన్నల 986 మార్కులు సాధించారని వెల్లడించారు. విద్యార్థులను ఏజీఎం హనుమంతరావు తదితరులు అభినందించారు.

ఉమ్మడి జిల్లాలో ఇంటర్ ఫలితాల్లో శ్రీచైతన్య విజయభేరి

గుంటూరు(విద్య), ఏప్రిల్ 12: ఇంటర్ ఫలితాల్లో ఉమ్మడి జిల్లాలో శ్రీచైతన్య విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని ఎగ్జిక్యూటివ్ ఏజీఎం ఈమని దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపీసీలో ఎం.ఉమామహేశ్వరి, ఎ.నాగప్రణదీప్, జి.వైష్ణవి తదితరులు 466 మార్కులు సాధించారని తెలిపారు. అదే విధంగా బైపీసీ విభాగంలో సీహెచ్ శ్రీవెంకటఅలేఖ్య, పి.కారుణ్యప్రియ, జె.శ్రీకీర్తన, ఎస్‌కే నిహాల్‌పర్వేజ్, ఎ.లోహిత తదితరులు 434 మార్కులు సాధించారని తెలిపారు. ఎంపీసీ ప్రథమ సంత్సరంలో 12 మంది 465పైగా మార్కులు, 33 మంది 464పైగా, 538 మంది 460పైగా మార్కులు సాధించారని తెలిపారు. ఇంకా 1558 మంది 450పైగా మార్కులు సాధించారని తెలిపారు. బైపీసీలో 430 పైగా మార్కులు 52మంది, 420పైగా మార్కులు 188మంది, 400పైగా మార్కులు 427 మంది సాధించారని వివరించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో ఎం.విద్యావైష్ణవి 991, ఆర్.సౌజన్య, పి.దీపిక, షేక్ నన్నుఅఫ్రీయా, ఎస్.ఉషాచౌదరి 989 మార్కులు సాధించారని వెల్లడించారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో జి.ఆకాంక్ష 987, ఎండి అఫ్రియాతసీనా 986 మార్కులు సాధించారు. ఇంకా 980పైగా మార్కులు 285మంది, 970పైగా మార్కులు 588మంది, 950పైగా మార్కులు 1573 మంది సాధించారని తెలిపారు. విద్యార్థులను ఏజీఎం ఈమని దుర్గాప్రసాద్, డీన్స్ కిషోర్‌కుమార్, చంద్రశేఖర్, కృష్ణప్రసాద్, హరిబాబు, ప్రిన్సిపల్స్ శాంతకుమారి, భారతీదేవి, సంజయ్, సీతంరాజు, నాగూల్‌మీరా, గోపి, కృష్ణబాల, సుబ్రమణ్యం, కనగాల శ్రీనివాసరావు అభినందించారు.



విద్యార్థులతో ఏజీఎం దుర్గాప్రసాద్ తదితరులు